జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No : TELTEL/2008/24799

ఆదిలాబాద్, హైదరాబాద్ సోమవారం, 02 జూన్ 2025 సంపుటి: 18 సంచిక: 86 పేజీలు: 12 వెల: రూ.5






# సంపాదకీయం

## పేదలు లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి

దశంలో కుల రాజకీయాలు మళ్లీ ఊపందుకున్నాయి. కులాల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నది మాత్రరం..అగ్రకులాల వారే. ఇతర కులాల వారికి ఓ బొక్కేసి...వారిపేరు చెప్పి అధికారం చెలాయిస్తున్నారు. అంతే తప్ప వారికి రాజ్యాధికారం మాత్రం అప్పగించడం లేదు. ఎస్సీ,ఎస్టీలకు అధికారం చెలాయించే పదవులు లేనేలేవు. రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము ఉన్నా... ఆ పదవి ఓ ఉత్సవ విగ్రహం లాంటిదే. పార్టీ అధ్యక్ష పదవులు మొదలు సిఎంలు, ప్రధానులు, ఇలా అంతా అగ్రకులాల పెత్తనమే నడుస్తోంది. బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను కేవలం ఓటు బ్యాంక్ చేసుకుని రాజకీయాలు చేస్తూ..అధికార పెత్తనం చెలాయిస్తూ దేశాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టకుండా అడ్డుకుంటున్నారు. కులాల కుంపట్లు రగిల్చి సాధించేదేమీ లేదు. అవతల అన్ని దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మనం మాత్రం కులాలు, వర్గాలు అంటూ కొట్టుకు చస్తున్నాం. దీనికితోడు సిద్ధాంత నిబద్ధత లేని రాజకీయాలు సాగుతున్నాయి. విద్వేషాలు, విభేదాలతో రాజకీయాల్లో నెగ్గుకు కావడం కుదరదు. దేశంలో అనేక తప్పిదాలకు కారణమైన కాంగ్రెస్ ఇప్పుడు ఎదుటి పార్టీని విమర్శిస్తూ అధికరాం కోసం అర్రులు చాస్తోంది. ఇకపోతే అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఎ పదేళ్ల కాలంలో చేసినన్ని తప్పులు లెక్కించడానికి సమయం సరిపోదు. పదేళ్లలో దేశాన్ని వెనక్కి నెట్టిన ఘనులు వీరు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించడం దారుణం కాక మరోటి కాదు. గతంలో సర్జికల్ స్ట్రయిక్స్‌ను సైతం విమర్శించారు. ఇవన్నీ ప్రజలు ఇంకా మరచిపోలేదు. వీటిని విస్మరించి బిజెపి చేస్తున్న పాలనపై విమర్శలు చేయడం ద్వారా తమ తప్పులను కప్పిపుచ్చు కోవడం కుదరదు. దమ్ముంటే తాము చేసి తప్పులను, తప్పుడు నిర్ణయాలపై చర్చకు రావాలి. ఇకపోతే ఎంతసేపు విభజించు పాలించు అన్న రీతిలో కులమతాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావడం కూడా కుదరకపోవచ్చు. కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీకరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. దేశ విభజన జరిగింది. ఇంకా ఆ పీడకల నుంచి మనం బయటపడలేదు. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తి చూపాల్సిందే. ప్రజా సంక్షేమానికి పోరాడాల్సిందే. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని మంచి పాలన అందించేందుకు అసవరమైన సూచనలు ఇవ్వాల్సిందే. కానీ ఇంకా దేశంలో సగం జనాభాగా అవుతున్న వారిని కూడా మైనార్టీలుగా చూపుతూ.. ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతి లో భాగంగా చూడాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం వారి దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యలపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో హిందువులను కించపరిచే రాజకీయాలు చేయడం మానాలి. ఎంతసేపు ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మగా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని కాంగ్రెస్, వామపక్ష నేతలు చేస్తున్న విమర్శలు హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదు. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది.హిందువులు ఏదైనా చేస్తే దానిని భూతద్దంలో చూపించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండించడంలో నాలుకలు మడతపడే స్తున్నారు. ఇందుకు మొన్నటి పహల్గామ్ దాడి తరవాత ముస్లిం టెర్రరిజాన్ని గట్టిగా కడిగి పారేయడంలో రాజకీయ పార్టీలు వెనకంజ వేశాయి. అందుకే ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహిస్తోందని.. అంటున్న వారు ఇస్లామిక్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోవడానికి వారి పిడి వాదాలే కారణం. ప్రపంచం అంతా మారుతోంది. ఏ దేశమైనా సమస్యలతోనే పోరాడుతోంది. వీరు నమ్ముతున్న చైనా కూడా ప్రజల సమస్యలను ఎజెండా చేసుకునే పోరాడుతోంది. అయినా అక్కడ ఇస్లాంకు స్థానం లేకుండా అణచి వేస్తున్నారు. దీనిని ఇక్కడి కమ్యూనిస్టులు గుర్తించరు. ప్రస్తావించరు. చైనా తీరును ఎండగట్టరు. కానీ భారతదేశంలో కలసిమెలసి జీవించే విధంగా ప్రజలు ముందుకు సాగుతున్నా..వీరు ఆజ్యం పోస్తుంటారు. ఈ ప్రయత్నాల నుంచి వారు బయటపడాలి. విపక్షాలు కూడా ప్రజల ఎజెండాతో ముందుకు సాగాలి. అప్పుడే ప్రజలు కూడా ఆదరిస్తారు. కులమతాలను పక్కన పెట్టి పేదల ఆర్థిక అభివృద్ధికి ముందుకు సాగాలి. పేదలు లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి. అప్పుడే దేశం బాగుడపుతుంది.

# అర్హులకే రాజీవ్ యువ వికాసం

మూడవపేజీ తరువాయి..

ఉత్తమ్ కుమార్‌రెడ్డికి రేవంత్ రెడ్డి, మంత్రులు అభినందనలు తెలిపారు.ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దన్నారు. ఈ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వివరించారు. దీనిపై కేబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు. కాగా ఈ ఏడాది రూ.6000 కోట్లతో మొత్తంగా ఐదు లక్షల మందికి ఈ స్కీం అమలు కానుంది. ఆ తర్వాత దశలో రూ.4 లక్షల వరకు కూడా రుణాలు మంజూరు చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ పథకం ప్రధాన లక్ష్యం యువతకు నైపుణ్య అభివృద్ధి చేయడం. విద్య ఉపాధి అవకాశాలు కల్పించడం. ఉపాధి రంగంలో పోటీకి తగిన శిక్ష. దీంతో పాటు స్వయంగా వ్యాపారాలు ప్రారంభించడం. ప్రధానంగా ఈ పథకం ద్వారా సమాజాన్ని అభివృద్ధి దిశగా నడిపించవచ్చు. యువకుడి భవిష్యత్తు నిర్మాణానికి ఇది ఎంతగానో దోహదం చేస్తుంది. నిరుద్యోగ సమస్యకు రాజీవ్ యువ వికాసం పథకం ఒక పరిష్కారం అని కూడా చెప్పవచ్చు. ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలకు చెందిన యువత అర్హులు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వరకు ఈ పథకానికి అర్హులు. తెలంగాణ శాశ్వత నివాసి అయి ఉండాలి. 2025 మార్చి 15వ తేదీ నుంచి రాజీవ్ యువ వికాసం పథకం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఆన్‌లైన్ లో ఈ పథకానికి దరఖాస్తుల స్వీకరణ చేపట్టింది. ఈ నేపథ్యంలో వీరందరి పత్రాలను స్క్రూటినీ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అయిన జూన్ 2వ తేదీన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తోంది.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ.50,000, రూ.లక్ష వరకు రుణాలను మంజూరు చేస్తుంది. మొదటి విడతలో రూ.50,000 రూ.లక్ష రుణాలను మంజూరు చేస్తుంది. అర్హులైన వారిని ఎంపిక చేసి రేపు మంజూరు పత్రాలను విడుదల చేస్తారు. ఆ తర్వాత రూ.4 లక్షల వరకు రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారిని రుణాల మంజూరుకు సన్నద్ధం అవుతుంది. రాజీవ్ యువ వికాసం పథకానికి 80 శాతానికి పైగా రూ.4 లక్షల రుణాలకు దరఖాస్తు చేసుకున్నారు.



# భీకర దాడులు..

మూడవపేజీ తరువాయి..

వైమానిక స్థావరం కూడా దద్దరిల్లింది. ఇరు దేశాల మధ్య రేపు (జూన్ 2) ఇస్తాంబుల్‌లో కీలక శాంతి చర్చలు జరగనున్న తరుణంలో ఈ పరిణామం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది.'ఆపరేషన్ స్పైడర్ వెబ్' (పవుటినా) అనే సంకేతనామంతో ఉక్రెయిన్ భద్రతా విభాగం (ఎస్‌బీయూ) అత్యంత రహస్యంగా, ఏడాది పాటు ప్రణాళిక రచించి ఈ మెగా ఆపరేషన్‌ను అమలు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో భాగంగా బెలాయా (తూర్పు సైబీరియా), ఫిన్‌లాండ్ సమీపంలోని ఆర్కిటిక్‌లోని ఒలెన్యా, మాస్కోకు సమీపంలో ఉన్న ఇవనోవో, డ్యాగిలెవో వంటి పలు కీలక రష్యా వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఉక్రెయిన్ వర్గాలు వెల్లడించాయి. ఈ దాడుల్లో సుమారు 40కి పైగా రష్యా విమానాలు ధ్వంసమయ్యాయని, వీటిలో అత్యాధునిక టీయూ-95, టీయూ-22ఎం3 బాంబర్లు, ఒక ఏ-50 నిఘా విమానం కూడా ఉన్నాయని ఉక్రెయిన్ మీడియా వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే, యుద్ధంలో ఉక్రెయిన్ జరిపిన అత్యంత విధ్వంసకర డ్రోన్ దాడిగా ఇది చరిత్రలో నిలిచిపోతుంది,

మాస్కోకు ఇది గణనీయమైన ఎదురుదెబ్బ అవుతుందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సైబీరియాలోని ఇర్కుట్స్క్ ప్రాంతంలోని స్రెద్నీ గ్రామంలో తమ సైనిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగిన విషయాన్ని ఆ ప్రాంత రష్యా గవర్నర్ స్వయంగా ధృవీకరించడం గమనార్హం. యుద్ధ క్షేత్రాలకు అత్యంత దూరంలో, రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ శత్రువుల బాంబర్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిగిందని తెలుస్తోంది.

సరకు రవాణా ట్రక్కులపై అమర్చిన మొబైల్ చెక్క షెడ్లలో డ్రోన్‌లను దాచిపెట్టి, నిర్ణీత సమయాల్లో ట్రక్కుల పైకప్పులను రిమోట్‌గా తెరిచి, డ్రోన్‌లను ప్రయోగించినట్లు సమాచారం. రష్యా వద్ద ఉన్నంత విస్తృతమైన క్షిపణి నిల్వలు లేని ఉక్రెయిన్, వ్యూహాత్మకంగా డ్రోన్లనే ప్రధాన ఆయుధంగా మలుచుకుంటోంది.ఇదిలా ఉండగా, ఇస్తాంబుల్‌లో ఇరు దేశాల మధ్య కీలక చర్చలు జరగాల్సి ఉంది. ఈ చర్చల్లో తమ ప్రతినిధి బృందం పాల్గొంటుందని, సంపూర్ణ కాల్పుల విరమణ, ఖైదీలు మరియు అపహరణకు గురైన పిల్లల విడుదల తమ ప్రధాన ప్రాధాన్యతలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. అయితే, ఈ పెను డ్రోన్ దాడుల నేపథ్యంలో ఇస్తాంబుల్ చర్చల భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ దాడులకు రష్యా ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది.



## ఈనెల 5న సిట్ విచారణకు ప్రభాకర్‌రావు?!

మూడవపేజీ తరువాయి..

కాబోతుంది. ఆయనపై ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసు నమోదైన తర్వాత అమెరికాలో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్‌రావు విచారణకు హాజరుకావడానికి సిద్ధమయ్యారు.దాదాపు 14 నెలలుగా అమెరికాలో ఉన్న ప్రభాకర్‌రావు, ఈనెల 5వ తేదీన విచారణకు హాజరవుతానని దర్యాప్తు బృందం సిట్‌కు తెలియజేసినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తిగా సహకరిస్తానని, ఎటువంటి సమాచారమైనా వెల్లడిస్తానని సుప్రీంకోర్టుకు ఆయన అండర్ టేకింగ్ లెటర్ రాసినట్లు తెలుస్తోంది. దీంతో వన్ టైం ఎంట్రీ పాస్‌పోర్ట్ అందిన మూడు రోజుల్లోపు దేశానికి రావాలని సుప్రీంకోర్టు ఆయనను ఆదేశించింది.ప్రభాకర్ రావు ను విచారణ చేస్తే ఈ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని దర్యాప్తు బృందం భావిస్తుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్టులు చేసిన సంగతి తెలిసిందే. విచారణలు జరుగుతున్నప్పటికీ, ప్రభాకర్ రావు పాత్ర అత్యంత కీలకమైనదని దర్యాప్తు బృందం అనుమానం వ్యక్తం చేసింది. ప్రభాకర్‌రావును విచారిస్తే ఇంకా ఎవరెవరి పేర్లు వెలుగులోకిస్తాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్‌గా మేఘా సుధా రెడ్డి

మూడవపేజీ తరువాయి..

అంతా హైటెక్స్ లోనే కొలువుదీరారు. అందరిలోనూ ప్రత్యేకంగా మేఘా సుధారెడ్డి నిలిచారు. ఆమెను మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ గా నియమించారు. ఈ నియామకం సందర్భంగా జ్ఞాపికను మిస్ వరల్డ్ సిఈఓ జూలియా మోర్లీ అందించారు. తనను నియమించినందుకు చాలా ఆనందంగా ఉందని సుధారెడ్డి అన్నారు. అద్భుతమైన ఏర్పాట్లకు తెలంగాణ ప్రభుత్వానికి, టూరిజం శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.మేఘా సుధారెడ్డికి ఫ్యాషన్ పై ప్రత్యేకమైన ఆసక్తి ఉంది. మిస్ వరల్డ్ పోటీల విషయంలో ఆమె పెద్ద ఎత్తున ఖర్చు పెట్టి కొన్ని కార్యక్రమాలనూ నిర్వహించారు. తన ఇంట్లో 'బ్యూటీ విత్ ఏ పర్పస్' గాలా విందు కూడా ఇచ్చారు. ఈ విందుకు దేశంలోని రాజ కుటుంబాల ప్రతినిధులు హాజరయ్యారు. చాలా హై రేంజ్ లో ఈ పార్టీ జరిగింది. అలాగే ముఖ్యమైన కార్యక్రమాలకూ స్పాన్సర్ షిప్ ఇచ్చారు. అందుకే గ్లోబల్ అంబాసిడర్ గా నియమించారు. గతంలో అమెరికాలో జరిగే మెట్ గాలా వేడుకల్లోనూ సీటు రిజర్వ్ చేసుకుని వెళ్లారు. ఆమె కోసం మేఘా కృష్ణారెడ్డి ప్రత్యేకమైన ఫ్యాషన్ కార్యక్రమాలకు స్పాన్సర్ చేస్తూంటారని ప్రచారం జరుగుతూ ఉంటుంది. మొత్తంగా మిస్ వరల్డ్ పోటీల విషయంలో మేఘా కృష్ణారెడ్డి కి ఖర్చు కాస్త ఎక్కువే అయిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆయనకు భార్యపై ఉన్న ప్రేమ ముందు ఈ ఖర్చు తక్కువేనని కొంత మంది అంటున్నారు.

## కొత్తగా మరో 2 లక్షల రేషన్ కార్డులు

మూడవపేజీ తరువాయి..

ఇచ్చేందుకు ప్రజాపాలనతో పాటు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుకు అవకాశం కల్పించింది.అర్హులు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికే పలు దఫాలుగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ, కార్డుల జారీలో జాప్యం జరుగుతోంది. కొత్త రేషన్ కార్డులతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డులలో మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసినవారు కూడా ఎటువంటి స్పందన లేక ఎదురుచూస్తున్నారు. రేషన్ కార్డు లేకపోవడంతో సబ్సిడీ ధాన్యాలు, ఇతర సంక్షేమ పథకాలైన ఆరోగ్య శ్రీ, పింఛన్లు వంటి సౌకర్యాలు పొందలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు అందజేయాలని ప్రజలు కోరుతున్నారు.



# నేటి నుంచి స్లాట్ బుకింగ్

మూడవపేజీ తరువాయి..

అందుబాటులోకి తెచ్చామన్నారు.ఆస్తి రిజిస్ట్రేషన్ సేవలను ఆధు నీకరించడానికి, క్రమబద్ధీ కరించడానికి ఒక ముఖ్య మైన చర్యగా తెలంగాణ ప్రభుత్వం జూన్ 2 నుండి అన్ని సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ వ్యవస్థను ప్రారంభిస్తుందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు.ఇప్పటివరకు 47 సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన స్లాట్ బుకింగ్ విధా నాన్ని ఇప్పుడు మిగిలిన 97 కార్యాలయాలకు విస్త రించనున్నారు. రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ వ్యవస్థను అమల్లోకి తెస్తారు. స్లాట్ బుకింగ్ విధానంతో సమర్థ వంతమైన, పారదర్శకమైన, అవినీతిరహిత రిజిస్ట్రేషన్ సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది.

స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో జరిగిన సమీ క్షా సమావేశంలో పురోగతి సమాచారాన్ని పంచుకున్న మంత్రి పొంగులేటి.. ఏప్రిల్ 10 నుండి స్లాట్ వ్యవస్థ ద్వారా 45,191 కి పైగా పత్రాలు నమోదు చేయబడ్డాయని, 94% వినియోగదారులు సంతృప్తితో ఉన్నారని వెల్లడించారు.



# దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు

మూడవపేజీ తరువాయి..

మృతుల సంఖ్య 10కి చేరుకుంది. గడిచిన 24 గంటల్లో గౌహతి, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతిచెందారు. మేఘాలయలో ఇద్దరు, మిజోరం, నాగాలాండ్, త్రిపురలలో ఒక్కొక్కరు చొప్పున కొండచరియలు విరిగిపడటం, వరదనీటిలో మునిగిపోయి ఐదుగురు చనిపోయారు. అసోంలోని గౌహతిలో కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి చెందారు. అసోం పశ్చిమ ,దక్షిణ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయని ఐఎండీ తెలిపింది. అసోంలోని లఖింపూర్‌తో సహా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. మేఘాలయలో కూడా భారీవర్షాలు బీభత్సం సృష్టించాయి. భారీ వర్షాలకు ముగ్గురు మృతి. గడిచిన 24 గంటల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా మేఘాలయలోని తూర్పు ఖాసీ హిల్స్ జిల్లాలో వృద్ధురాలు, మైనర్ సహా ముగ్గురు మృతిచెందారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో సాధారణ జనజీవనం తీవ్రంగా అస్తవ్యస్తమైంది. మిజోరాంలో భారీ వర్షం కారణంగా 5 ఇళ్లు, హోటల్ కూలిపోవడంతో పలువురు మృతి చెందినట్లు తెలుస్తోంది. లాంగ్ట్లైలోని బజార్ వెంగ్ ,చాండ్మేరి ప్రాంతాల సరిహద్దు ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఇళ్ళు ,హోటల్‌ను ధ్వంసమైంది. హోటల్‌లో బస చేసిన మయన్మార్‌కు చెందిన అనేక మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు తెలిపారు.

కేరళలో నైరుతి రుతుపవనాలతో కురిసిన భారీ వర్షాలకు ఏడుగురు మృతిచెందారు. మరో ముగ్గురు గల్లంతయ్యారు. భారీగా ఆస్తి నష్టం జరిగింది. మరో రెండు రోజులు భారీ వర్షాలున్నందుకు అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ సూచించింది. తిరువనంతపురం జిల్లాలో రెండు ఫిషింగ్ బోట్లలో సముద్రంలోకి వెళ్లిన తొమ్మిది మంది మత్స్యకారులు గల్లంతయింది.




# మొదలైన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ముగిసిన సంగతి తెలిసిందే. మే 22 నుంచి ప్రారంభమైన ఈ పరీక్షలు మే 29వ తేదీతో ముగిశాయి. ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 4.2లక్షల విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. ఇక ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని మరింత పకడ్బందీగా చేసేందుకు ఇంటర్‌బోర్డు కొన్ని కీలక మార్పులు చేసింది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రెండు విడతల్లో చేపట్టనున్నారు. మే 29 నుంచి మొదటి విడత మూల్యాంకనం పూర్తైంది. ఇక మే 31 నుంచి రెండో విడత మూల్యాంకనం ప్రారంభమైంది. అయితే ఇప్పటివరకు ప్రతి అయిదు బోర్డులకు ఒక సబ్జెక్టు నిపుణుడు ఉండేవారు. ఆయన ఎగ్జామినర్లు దిద్దిన జవాబుపత్రాల్లో రోజుకు 20 చొప్పున పునఃపరిశీలించేవారు. తప్పుగా మార్కులు వేస్తే వాటిని సరిచేయడం జరిగేది. అయితే ఈసారి ప్రతి రెండు బోర్డులకు ఒక సబ్జెక్టు నిపుణుడిని ఇంటర్ బోర్డు నియమించింది. వీరు ప్రతిరోజూ 40 పేపర్ల పేపర్ల చొప్పున పరిశీలించాల్సి ఉంటుంది. ఫలితంగా మూల్యాంకనంలో తలెత్తే పొరబాట్లు మరింత తగ్గుతాయని అధికారులు చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2025 అడ్మిట్ కార్డులను ఉన్నత విద్యామండలి తాజాగా విడుదల చేసింది. ఈ మేరకు ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రకటన జారీ చేసింది. అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్, హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఎంటెక్, ఎం.ఫార్మసీ, ఫార్మ్.డీ (పీబీ) కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. జూన్ 6, 8 తేదీల్లో ఈ ప్రవేశ పరీక్ష జరగనుంది.



## నవోదయలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

9 నవోదయ విద్యాలయాలు ఉన్నాయి. వీటిల్లో ప్రవేశాలకు మొత్తం రెండు విడతల్లో ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ జూన్ 15, 2025 నుంచి అందుబాటులోకి రానుంది. జూన్ 15 నుంచి జులై 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి చదువుతున్న గ్రామీణ నేపథ్యమున్న విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే విద్యార్థులు తప్పనిసరిగా మే 1, 2014 నుంచి ఏప్రిల్ 30, 2016 మధ్య జన్మించి ఉండాలి. ఈ పరీక్ష రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశ తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో 2025 డిసెంబర్ 13 (శనివారం)న ఉదయం 11.30 గంటలకు జరుగుతుంది. జమ్మూ కశ్మీర్ సహా పలు పర్వత ప్రాంత రాష్ట్రాల్లో 2026 ఏప్రిల్ 11న రెండో దశ పరీక్ష జరుగుతుంది. ఈ మేరకు నవోదయ విద్యాలయ సంస్థ ప్రవేశ పరీక్ష వివరాలను నోటిఫికేషన్‌లో పేర్కొంది.

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 02 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 86 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:44 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఈనెల 5న సిట్ విచారణకు ప్రభాకర్‌రావు?!

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం**
**స్వదేశానికి రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును దేశానికి రప్పించడానికి దర్యాప్తు బృందం చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం

మిగతా1 2లో..

## మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్‌గా మేఘా సుధా రెడ్డి

మిస్ వరల్డ్ పోటీలు ఫైనల్‌కు వచ్చిన సమయంలో హైదరాబాద్‌లోని హై ప్రొఫైల్ వర్గాల్లో ఎక్కడా లేనంత సందడి కనిపిస్తోంది. ధనవంతులు, ఫ్యాషన్ ప్రియులు

మిగతా 2లో..

# అర్హులకే రాజీవ్ యువ వికాసం



కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సదస్సులు, పంటల సాగు సన్నద్ధతపైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుదీర్ఘంగా సమీక్షించారు. సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, సీఎస్(ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) పాల్గొన్నారు. ఈనెల 5న కేబినెట్ భేటీ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. దరఖాస్తుల పూర్తి పరిశీలన అనంతరమే రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి అర్హులను ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్‌లో చర్చించిన తర్వాతే రాజీవ్ యువ వికాసంపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లుగా సమాచారం. ఒక్క అనర్హుడికి కూడా ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరదదని రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఉపముఖ్యమంత్రికి ఇప్పటికే నివేదిక అందింది. కాగా నివేదికను సీఎం, మంత్రులకు భట్టి విక్రమార్క వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై కేబినెట్‌లో చర్చించాలని నిర్ణయించారు. ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించినందుకు

మిగతా 2 లో..

- ఒక్క అనర్హుడికి కూడా అందకూడదు
- దరఖాస్తుల పూర్తి పరిశీలన పూర్తవ్వాలి
- కేబినెట్‌లో చర్చ తర్వాతే తుది నిర్ణయం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- రాష్ట్ర అవతరణ వేడుకలపై సమీక్ష
- ఈనెల 5న కేబినెట్ భేటీకి నిర్ణయం

**నేడు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు**




# భీకర దాడులు..

- రష్యాపై ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్ దాడులు
- రష్యా వైమానిక స్థావరాలే లక్ష్యంగా దాడి
- 40కి పైగా రష్యా విమానాలు ధ్వందం!
- దాడులను ధృవీకరించిన రష్యా బలగాలు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. నేడు రష్యాపై ఉక్రెయిన్ మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత భారీ స్థాయిలో డ్రోన్లతో విరుచుకు పడింది. ఈ దాడుల తీవ్రత ఎంతగా ఉందంటే, ఉక్రెయిన్ సరిహద్దుకు వేల కిలో మీటర్ల దూరంలో ఉన్న తూర్పు సైబీరియాలోని కీలక

మిగతా 2 లో..



## 11ఏళ్లలో పాలనను ఇంటింటికీ
# వివరించాలి

- బీఆర్ఎస్, కాంగ్రెస్ు అవినీతి, కుటుంబ పార్టీలు
- మోదీ పాలనపై ప్రపంచం మొత్తం విశ్వాసం
- యూపీఏ హయాం అంతా కుంభకోణాల మయమే
- కాంగ్రెస్ హయాంలో ఉగ్రదాడులు జరిగాయి
- పౌరులు, సైనికులు 42వేల మంది మృతి చెందారు
- కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి



ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై ప్రపంచం మొత్తం విశ్వాసం, నమ్మకాన్ని వ్యక్తం చేస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిఅన్నారు. 11ఏళ్ల పాలనలో ఒక్కరూపాయి అవినీతి లేకుండా కొనసాగించారన్నారు. యూపీఏ హయాం అంతా కుంభకోణాల మయమే అని ఆరోపించారు. జీరో టాలరెన్స్ విధానంతో నీతివంతమైన పాలనను ప్రధాని మోదీ దేశానికి అందించారన్నారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పదాదికారుల సమావేశం అనంతరం మాట్లాడుతూ.. మోదీ పదకొండేళ్ల పాలనపై వివరాలను ప్రతీ ఇంటికి, గ్రామాలలోని ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో కేంద్రం 32 శాతం నిధులను ఇచ్చేవారు. ప్రస్తుతం 42 శాతానికి పెంచి రాష్ట్రాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని విశ్వాసం, నమ్మకం, కమిట్మెంట్ కొనసాగిస్తున్నామన్నారు. జీఎస్టీ ద్వారా అవినీతి లేకుండా సమర్థవంతమైన పన్నుల విధానాన్ని రూపొందించారు. దేశంలో హైదరాబాద్ తో సహా ఉగ్రవాద దాడులు జరిగేవన్నారు. గత 11 ఏళ్లలో ఒక్క ఉగ్రవాద దాడి

మిగతా 12 లో..

## కొత్తగా మరో 2 లక్షల రేషన్ కార్డులు

**కసరత్తు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం**

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పరిపాలనతో భాగంగా వచ్చిన దరఖాస్తులను వెరిఫై చేసిన అధికారులు 2 లక్షల మందికి కొత్తగా కార్డులు ఇచ్చేందుకు అనుమతించారు. మిగిలిన దరఖాస్తుల వెరిఫికేషన్ కూడా సాగుతోందన్నారు. కొత్తగా అప్లయ్ చేసుకున్న అర్హులకు..రేషన్ కార్డు లభిస్తుందని అధికారులు తెలిపారు. ఈ నెలలో ఒకేసారి 3 నెలలకు సన్నబియ్యం తీసుకోవచ్చు. అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు

మిగతా 2 లో..

## నవోదయలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**జూన్ 15 నుంచి దరఖాస్తుకు అవకాశం**

జవహర్ నవోదయ విద్యాలయ సమితి 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఉన్న దాదాపు 654 నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో సీట్ల భర్తీకి ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో 15, తెలంగాణ

మిగతా 2 లో..

# నేటి నుంచి స్లాట్ బుకింగ్

## రిజిస్ట్రేషన్ల సేవలు అందుబాటులోకి..
## మంత్రి పొంగులేటి వెల్లడి




హైదరాబాద్:జూన్ 01
తెలంగాణ రాష్ట్రంలో సోమవారం జూన్ 2 న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇప్పటికే 47 చోట్ల స్లాట్ బుకింగ్ సేవలు అమలవుతుండగా మిగిలిన 97 చోట్ల ప్రారంభిస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఖఈ విధానం మంచి ఫలితాలను ఇస్తోందని, స్లాట్" తో రిజిస్ట్రేషన్లు పెరిగాయని మంత్రి తెలిపారు. అలాగే రిజిస్ట్రేషన్ సేవల్లో( ఏఐ) సేవలను ఉపయోగించు కొని ప్రజలకు మరింత సులువైన సమర్థవంతమైన సేవలను అందించబోతు న్నామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. భూమి రిజిస్ట్రేషన్ చేసుకునే వారి సందేహాలు తీర్చుడానికి వాట్సాప్ నెంబర్ ను(82476 23578)

మిగతా 2 లో..

## 11 మందికి శౌర్య పతకాలు

**19 మందికి మహోన్నత సేవా పురస్కారం**
**పోలీస్ సేవా పథకాలను ప్రకటించిన ప్రభుత్వం**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు సేవా పతకాలు ను ప్రకటించింది. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలపై హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ

మిగతా 12 లో..

## నేడు జేఈఈ అడ్వాన్స్ ఫలితాలు విడుదల

దేశంలోని ప్రముఖ ఐఐటీల్లో ప్రవేశానికి ప్రతి ఏటా నిర్వహించే జేఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. దేశవ్యాప్తంగా మే 18న ఈ పరీక్ష జరిగింది. ఈ ఫలితాల ఆధారంగా ఐఐటీల్లో అడ్మిషన్ లభించనుంది. దేశంలోని ప్రతిష్ఠాత్మకమైన 23 ఐఐటీల్లో జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ రెండు దశల్లో నిర్వహించే పరీక్షల ద్వారా అడ్మిషన్ లభిస్తుంటుంది. ఈ ఏడాది జనవరి, ఏప్రిల్ నెలల్లో రెండు

మిగతా 12 లో..

## దేశ వ్యాప్తంగా
# భారీ వర్షాలు

## వరద గుప్పిట్లో ఈశాన్య రాష్ట్రాలు
### కేరళలో వందలాది ఇండ్లు నీట మునక
### ఆయా రాష్ట్రాల్లో 10 మందికి పైగా మృతి

నైరుతి మన దేశంలో కేరళలో మొదటగా ప్రవేశిస్తాయి. ఈ నేపథ్యంలో కేరళలో ఇప్పటికే భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. అంతేకాదు కేరళలోని పలు జిల్లాల్లో ప్రవహిస్తున్న వరదల కారణంగా వందలాడి ఇండ్లు నీట మునిగాయి. ఇక ప్రజలను ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. అటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రాల్లో వానలు ముంచెత్తున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో దాదాపు 10 మందికి పైగా మృతి చెందినట్టు వార్తలు వస్తున్నాయి. ఇక ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మేఘాలయ, త్రిపుర మిజోరాం, నాగాలాండ్ లలో భారీ వర్షాలతో కొండచరియలు విరిగిపడి పదిమంది మృతి చెందారు. ఈశాన్య రాష్ట్రాల్లో వర్షాల కారణంగా సంభవించిన విపత్తులలో

మిగతా 2 లో..



## మందుబాబులకు అడ్డాగా మారిన కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



**ప్రజాజ్యోతి జూన్ 01(గద్వాల డివిజన్)** జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందు బాబులకు అడ్డాగామారింది. చీకటి పడితే చాలు మందు బాబులు పాఠశాలఆవరణలో కూర్చుని దర్జాగా మద్యం సేవిస్తున్నారు. తాగిన తర్వాత సీసాలు గది లోపలికి తలుపుల పక్కన పడేసి పగలగొడుతున్నారు. అక్కడేవదిలేసివెళుతున్నారు. వేసవి సెలవుల తర్వాత ప్రభుత్వపాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నతరుణంలో ఇలాంటి సంఘటనలు జరుగు తుండడంతో విద్యార్థులను తమ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటే భయ పడుతున్నారు. మందుబాబులు ప్రభుత్వ పాఠశాలలో మద్యం సేవించడం పట్ల అధికారులు కూడా చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు గ్రామస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్పందించి మందుబాబుల ఆగడాలకు కళ్లెం వేయాలని గ్రామంలోని ప్రజలు కోరుతున్నారు.

## శాంతి భద్రతలకు అందరూ సహకరించాలి

– 1861 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుంది – జిల్లా ఎస్పీ డి జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 1:** శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని ప్రజలంతా ప్రశాంతతను పెంపొందించేందుకు 01-06-2025 నుండి 30-06-2025 వరకు జిల్లా అంతటా పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పోలీస్ ఉన్నత అధికారుల అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు. ఊరేగింపులు. ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు కత్తులు. చాకులు కర్రలు. జెండా కర్రలు దొడ్డు కర్రలు తుపాకులు ప్రేలుడు పదార్థములు వాడినట్లు అయితే చట్టరీత్యా నేరం చేసినట్లు అవుతుందని అన్నారు. నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ఇబ్బంది చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను జనసమూహం గుంపులు గుంపులుగా ఉండరాదు ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట వంటి పని చేయరాదు సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు డీజే లు వంటివి ఈ సమయంలో నిషేధము. నియమ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని తెలిపారు.

## హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

– వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టు ఫౌండర్ కల్వ మనోహర్



**కల్వకుర్తి, జూన్ 1( ప్రజా జ్యోతి):** గత 40 రోజులుగా కల్వకుర్తి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ మరియు శ్రీ లక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారు సంయుక్తంగా నిర్వహించిన చిన్నారులకు గీతా పారాయణం కార్యక్రమం ముగింపు వేడుకలు వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ కల్వ మనోహర్ మాట్లాడుతూ ఈరోజున సనాతన ధర్మం అమెరికా యూరప్ లాంటి విదేశాల్లో ఎంతో గొప్పగా కీర్తించబడుతుంది కానీ ఇక్కడి యువత పాశ్చాత్య పోకడ పోవడం వలన సనాతన ధర్మం యొక్క గొప్పతనం తెలుసుకోలేకపోతున్నారు సనాతన ధర్మం యొక్క విలువలను చిన్నారులలో పెంపొందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్విరామంగా దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది చిన్నారులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో నేర్చుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని వచ్చే ఏడాది మరింత అద్భుతంగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డిచిన్నారులకు బహుమతులు అందచేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కల్వ మనోహర్ సమయాన్ని డబ్బును వెచ్చించి ఎంతో మహోన్నతమైన కార్యక్రమం చేపట్టారు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడానికి ఎంతో అదృష్టం ఉండాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్య, వరలక్ష్మి, తిరుపతయ్య, బృంగి శీను, రవిచంద్ర, కొండూరు శీను, నరెడ్ల శేఖర్ రెడ్డి, కల్వ హరి, నర్సిరెడ్డి, గన్నోజు బాబిదేవ్, బోడ యాదగిరి, చిన్నారుల తల్లిదండ్రులు భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి

– నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్









**నాగర్ కర్నూల్ జూన్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా, పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో సోమవారం 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అతిథి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి హాజరై ఉదయం 10:00 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలంగాణ వేడుకలకు సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించే కార్యక్రమా వివరాలను ఈ సందర్భంగా వివరించారు. సోమవారం ఉదయం 9-40 గంటలకు జిల్లా ఎస్పీ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని, ఉదయం 9-45 గంటలకు జిల్లా కలెక్టర్ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి తెలంగాణ ఆవిర్భావ వేడుకల జిల్లా ముఖ్య అతిథి జి చిన్నారెడ్డి గారు ఉదయం 9 గంటల 50 నిమిషాలకు తెలంగాణ ఆవిర్భావ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఉదయం 9-52 గంటలకు అక్కడే ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నము వద్ద అమరవీరులకు పుష్పగుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటిస్తారని, తదనంతరం ఉదయం 10-00 గంటలకు ముఖ్య అతిథి గారు జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని చెప్పారు. 10-05 గంటలకు పోలీసుల కవాతు నిర్వహణ ఉంటుందని, ఉదయం 10-15 గంటలకు ముఖ్య అతిథి జిల్లాలో చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల వివరాలను వివరిస్తూ జిల్లాను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. 11-00 గంటలకు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు ఉంటాయని, ఉదయం 11:30 గంటలకు వందన సమర్పణ తో కార్యక్రమం ముగుస్తుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలియజేశారు. జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులు, పాత్రికేయులు ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అత్యంత ఘనంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు.

## సహోద్యోగికుటుంబానికి రూ 32 వేల ఆర్థిక సాయం చేసిన టోల్ ప్లాజా యూనియన్



**ప్రజాజ్యోతి జూన్ 01(గద్వాల డివిజన్)** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని బొంకూరు గ్రామానికి చెందిన రవి పుల్లూరు టోల్ ప్లాజాలో ఉద్యోగి. ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. తమ తోటి టోల్ ప్లాజాసిబ్బంది స్పందించారు .ఇందులో భాగంగా ఆదివారం బొంకూర్ గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ప్రమర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చిఇబ్బందిలో ఉన్న కుటుంబసభ్యులైన రవి భార్య లోకప్రియ తల్లి చెంచమ్మ, తండ్రి రాముడులకు టోల్ ప్లాజా యూనియన్ ఎంప్లాయిస్ తరపున సేకరించిన 32వేల రూపాయలను అందజేసి.. వారికి జ్ఞాపకార్థంగా రవి ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు. భవిష్యత్ లో ఎల్లప్పుడూ రవి కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని వారు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పుల్లూరు టోల్ ప్లాజా యూనియన్ నాయకులు. మద్దయ్య రాజశేఖర్ వెంకట్ రాముడు లాజర్ రాముడు రాజేష్, కళ్యాణ్ మహేష్ కుమార్ రాజా సవరన్న తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయానికి 50 కుర్చీల వితరణ



**మల్దకల్ జూన్ 01(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ధరూరు మండలం పారచర్ల గ్రామానికి చెందిన గౌళ్ళ వీరేష్ నాయుడు పూజిత దంపతులు 50 ప్లాస్టిక్ కుర్చీలు బహూకరించారు. దేవాలయ అర్చకులు,వాల్మీకి పూజారులకు అందజేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతకు స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని అందజేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాటు పూర్తి

– తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేరుకలను విజయవంతం చేయండి – తెలంగాణ ఉద్యమకారులు జి నీలప్ప ముదిరాజ్





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 01 (ప్రజాజ్యోతి):** ఎందరో త్యాగాల వల్ల ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్క తెలంగాణ వాది ఎక్కడ ఉన్న అమరవీరులకు నివాళులర్పించి తెలంగాణ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఉద్యమకారులు జి.నీలప్ప ముదిరాజ్ కోరారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని నారాయణపేట క్రాస్ రోడ్ వద్ద శ్రీ సాయి రియల్ ఎస్టేట్ నిర్వాహకులు, తెలంగాణ ఉద్యమకారులు జి నీలప్ప ముదిరాజ్ తన బృందంతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు జి.నీలపా ముదిరాజ్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాటం చేసి వారు వీర మరణం పొంది మనకు స్వరాష్ట్రాన్ని తెచ్చి పెట్టిన తెలంగాణ అమరవీరులకు ఈ ఒక్క రోజైనా వారికి మనస్ఫూర్తిగా నివాళులర్పించారని కోరారు. కావున నేడు ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని నారాయణపేట క్రాస్ రోడ్ లో నిర్వహించే జాతీయ జెండా ఆవిష్కరణలో పెద్ద ఎత్తున తెలంగాణ వాదులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జి నీలప్ప ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు జి. నీలప్ప ముదిరాజ్, కర్రెం కృష్ణ, నాగిరెడ్డి, ప్రకాష్, అవినాష్,మల్లేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్లకు ఈనెల 8 చివరి తేది




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 01 (ప్రజా జ్యోతి):** డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరుటకు దోస్త్-2025 ద్వారా రెండో విడత రిజిస్ట్రేషన్ ఈనెల 8 వరకు చేసుకోవచ్చని మఖ్తల్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ తెలిపారు. అనంతరం రెండో విడత ప్రచారానికి సంబంధించిన ప్రచార పోస్టర్ ను కళాశాల అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొదటి విడతలో రిజిస్ట్రేషన్ చేసుకోనని వారు, మొదటి విడతలో సీట్లు పొందని వారు రెండవ విడత ద్వారా సీట్లు పొందవచ్చని తెలిపారు. మొదటి విడతలో సీట్లు పొందిన వారు వెంటనే సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని తెలిపారు.

## జూన్ 3 నుంచి"భూభారతి"సదస్సులు

**మల్దకల్ జూన్ 1(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మల్దకల్ మండలంలోని ఈ నెల 3వ,తేదీ నుండి 16వ,తేదీ వరకు గ్రామాలలో భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి తహసిల్దార్ ఝాన్సీ రాణి తెలిపారు. 3న శేషంపల్లి, పాల్వాయి,4న,కుర్తిరావులచెరువు, అమరవాయి,5న తాటికుంట, బూడిదిపాడు,6ననాగర్ దొడ్డి, బిజ్వారం,9న విఠలాపురం, నేతువానిపల్లి,10న మల్లెందొడ్డి, సద్దలోనిపల్లి,11నఎల్కూరు, మద్దెలబండ,12న ఎద్దులగూడెం, ఉలిగేపల్లి,13న చర్ల గార్లపాడు, అడవి రావులచెరువు, 16న,మల్దకల్ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిది భరోసా

– టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి, జూన్ 1 (ప్రజా జ్యోతి):** నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసా అని టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలో పరిధిలోనివెల్దండ మండలంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి, వెల్దండ, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు సంబంధించి 22 మందికి సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలు అనారోగ్య కారణాలతో వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన 22 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన సుమారు రూ.6,66,500 (ఆరు లక్షల అరవైఆరువేల ఐదు వందల) విలువైన చెక్ లను వారికి అందించినట్లు తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పంతుల నాయక్, నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకట్ నాయక్, శ్రీను నాయక్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, లక్ష్మణ్,తరుణ్ స్వామి, కృష్ణ యాదవ్‌లతో పాటు స్థానిక నాయకులు ఉన్నారు.

## మద్దూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

యువకుడు అక్కడికక్కడే మృతి






**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్01:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని నాగంపల్లి గ్రామానికి చెందిన జోగు లవకుమార్ వయసు 25 సంవత్సరాలు ఉదయం 6:30 గంటలకు తన గ్రామం నుంచి మద్దూరు కు వెళ్తుండగా మార్గమధ్యలో శ్రీ సిద్ధి వినాయక గ్యాస్ గోదాం దగ్గర ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని తలకు బలమైన గాయాలు తలగడం వలన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని యొక్క తల్లి జోగు అనంతమ్మ యొక్క ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ మహమ్మద్ ఆదిల్ భాష పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు


– జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్01:** నారాయణపేట జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమము తేదీ 2-6-2025 రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2 న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

### రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా యంపి మల్లు రవి

– శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, జూన్ 01 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డా.మల్లు రవి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఎన్నిక అయ్యారు. ఈ సందర్బంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఆదివారం గాంధీ భవన్ లో యం.పి మల్లు రవిని మర్యాద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గొర్ల కాపర సమస్యలు పరిష్కరించాలి

## ఆత్మకూరు మండల నూతన కమిటీ ఎన్నిక




**ఆత్మకూరు, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించి గ్రామీణ సొసైటీ ఎన్నికలు జలపాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆత్మకూరు మండలం సదస్సు స్థానిక బస్టాండ్ సెంటర్లో ముద్దం సాంబయ్య అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరై లింగయ్య మాట్లాడుతూ.. గొర్రెలు మేకల పెంపకం దారులు గొర్రెలు మేకలకు మేత నీరు వైద్యం లేక గొర్ల మేకలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షలు 50 సంవత్స రాలు దాటిన గొర్ల కాపర్ లందరికీ ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందో ళన చేస్తామని హెచ్చరించారు. సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ.. గొర్రెల మేకల కోసం ప్రభుత్వ బంజర భూములు చెరువు శిఖాలు తుమ్మ చెట్లను సొసైటీలకు కేటాయించాలని సంగం పోరాటాల ఫలితంగా ప్రభుత్వం కేటాయించింది. రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందులు గొర్లు మేకలకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రెండు సంవత్సరాలు అయినా ఇప్పటివ రకు నట్టల మందులు వేయకపోవడం దుర్మార్గమని ఆయన ధ్వజమెత్తారు. వెంటనే గొర్లు మేకలకు మందులు వేయాలని డిమాండ్ చేశారు.

జీఎంపిఎస్ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సదస్సులో మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షు లుగా ముద్దం సాంబయ్య, గౌరవ సలహాదారులుగా కాడబోయిన రమేష్, అధ్యక్షులుగా మిర్యాల కుమార్, ఉపాధ్యక్షులుగా నాగరబోయిన ఓదెలు, దుంక దువ్వ రాజన్న, నాగర బోయిన సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా శెట్టి లింగయ్య, సహాయ కార్యదర్శిగా ముద్దం రమేష్ బాబు, నాగరబోయిన సాంబయ్య, ఆర్గనైజర్ కంచ సతీష్, కోశాధికారి మన్నుర్తి ఓదెలు, కమిటీ సభ్యులుగా గోపు ఎల్లయ్య, నాగర బోయిన దిలీప్, గడ్డి కుమార్, కంచ సతీష్, కాడ బోయిన రవి, కాడబోయిన రమేష్, మొగిలి, మంగ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

- ఈ నెల 3 నుంచి గ్రామాల్లో అవగాహన సదస్సులు
- రైతులు సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల చేసుకోవాలి
- తొర్రూర్ ఆర్డీవో గణేష్ బాబు



**మరిపెడ,జూన్01(ప్రజాజ్యోతి) :** ఏళ్ల తరబడి నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని,దీని ద్వారా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని తొర్రురు ఆర్డీవో గణేష్ బాబు అన్నారు.ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన డివిజన్ స్థాయి రెవెన్యూ సిబ్బంది అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.

ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందికి అవగాహన సదస్సుల గురించి వివరించారు. ఈ నెల 3వ తేదీ నుంచి గ్రామాల్లో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతుందని,రైతులు భూ సమస్యలు ఏమైనా ఉంటే సదస్సులు సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని సూచించారు. సంబంధిత అధికారులు సదరు సమస్యను స్థాయిని బట్టి పరిశీలించి విచారణ జరిపి పరిష్కరిస్తారన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా గ్రామ పంచాయతుల్లో నిర్వహించే ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ నెల 3వ తేదీన పురుషోత్తమయగూడెం, బురహాన్ పురం,4వ తేదీన గుండెపుడి, ఉమ్మడి గాలివారిగూడెం జీపీ,5న ఉమ్మడి నీలికుర్తి, ఉమ్మడి ఆనెపురం జీపీలు,6న రాంపురం, ఉమ్మడి ఉల్లేపల్లి జీపీలు, 9న ఉమ్మడి తాళ్లఊకల్, బీచ్ రాజ్ పల్లి,ఎల్లారిగూడెం జీపీలు, 10 ఉమ్మడి తానంచర్ల, ఉమ్మడి తండ ధర్మారం, బాలిని ధర్మారం, లచ్చ తండా జీపీలు,11న ఉమ్మడి వీరారం, ఎడ్జెర్ల, గుర్రప్ప తండా, 12న ఉమ్మడి ఎల్లంపేట, గిరిపురం, యలమంచిలి తండా,13న చిల్లంచర్ల, బుర్కితండా, అబ్బాయిపాలెం, దరావత్ తండా, 16 తేదీన మరిపెడ మునిసిపాలిటీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరిపెడ తహసీల్దార్ కృష్ణ వేణి,చిన్నగూడురు తహసీల్దార్ మహబూబ్ అలీ, నర్సింహులపేట తహసీల్దార్ రమేష్ బాబు,ఆర్ఐ శరత్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యంగా పరిరక్షణ వేదిక(ముస్లింల) మరిపెడ కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షుడు గా మహమ్మద్ అఫ్సర్(ఫ్రూట్స్) ఏకగ్రీవం



**మరిపెడ,జూన్ 1(ప్రజాజ్యోతి) :** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో హౌసింగ్ బోర్డ్,సీతారాంపురం రెహమానియ మస్జిద్ ఆవరణ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి,హాజీ జహంగీర్ ఆధ్వర్యంలో ఆ వేదిక మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కమిటీ శనివారం ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు సయ్యద్ సర్వర్, మహమ్మద్ ఫైజ్ ఖాన్ సమక్షంలో మండల అధ్యక్షుడు గా అఫ్సర్(ఫ్రూట్స్) ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ అప్సర్ (ఫ్రూట్స్)మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ముస్లిం మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని మా హక్కులను కాలరాస్తున్నారని అందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ సాధిక్ అలీ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.మరిపెడకు వేదిక ప్రతినిధిగా తనని నియమించిన సయ్యద్ సాదిక్ అలీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఉపాధ్యక్షులుగా పఠాన్ మక్బుల్ ఖాన్,కార్యదర్శిగా మహమ్మద్ భాషిత్ ఖాన్,సహాయ కార్యదర్శిగా షేక్ యాకుబ్ పాషా,కోశాధికారిగా షేక్ మున్ని,కార్యవర్గ సభ్యులుగా షేక్ అక్బర్, షాబుద్దీన్,శంషుద్దీన్ జాకీర్ హుస్సేన్,మహమ్మద్ అహ్మద్,షేక్ హుస్సేన్,మైనార్టీ కాలనీ అక్బర్,పెంట్ సాబ్, ఖాజా,యాకుబ్ పాషా తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల నూతన కమిటీ ను శాలువాలతో సత్కరించారు.

# ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**తొర్రూరు, జూన్ 1 (ప్రజాజ్యోతి) :** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని యతిరాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా కత్తి రవీందర్, కార్యదర్శిగా నాగిరెడ్డి, కోశాధికారిగా రాములు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ వింజమూరి సుధాకర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెరుమండ్ల రవి, ఉపాధ్యక్షులుగా కిన్నర యాకయ్య, బోలగాని మహేష్ గౌడ్, జాయింట్ సెక్రటరీగా నూతనకంటి మంగమ్మ, గౌరవ సలహాదారులుగా సోమేశ్వరరావు, యాకూబ్ రెడ్డి, సోమయ్య, బాలాజీ, మహేశ్ ,కృపాకర్ రాజు,వెంకన్న, బుచ్చయ్య, సోమరాములు, వెంకన్న, సోమ నరసయ్య, యాదగిరి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీషర్ట్ ల దాత బొమ్మనబోయిన రాజేందర్ ఈ కార్యవర్గంలోని సభ్యులందరికీ 80 వాకింగ్ టీ షర్ట్ లను అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం రాజేందర్ ను ఘనంగా సన్మానించారు .ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన నూతన అధ్యక్షుడు కత్తి రవీందర్ మాట్లాడుతూ వ్యాయామం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమైన అంశమని ప్రతి ఒక్కరూ ఉదయం ఒక గంట వ్యాయామానికి కేటాయించాలని తద్వారా భవిష్యత్తు జీవితమంతా ఆనందంగా కొనసాగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది సభ్యులు యాకూబ్ అలీ, లక్ష్మణ్, బుచ్చిబాబు, వేణు, కిరణ్, మహేశ్, శ్రీకాంత్, రమేష్,నిమ్మల వెంకన్న, శ్రీదర్, సంపత్,యాకయ్య , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- భూ సమస్యల పరిష్కారానికి భూభారతి గ్రామసభలు
- తహసిల్దారు శ్రీనివాస్

**రాయపర్తి జూన్ 1 ప్రజా జ్యోతి :** 03/06/2025 నుండి 17/5/25 వరకు మండలంలోని 22 రెవెన్యూ గ్రామాలలో షెడ్యూల్లోతెలిపిన విధంగా భూభారతి గ్రామా సభలు ప్రతి యొక్క రెవిన్యూ గ్రామాలలో నిర్వహించబడును. అని ఇట్టి గ్రామాసభలలో భూ సమస్యల పై దరకాస్తు చేసుకోగలరు స్థానిక తహసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ అని ఒక ప్రకటనలో కోరనైనది. ఈ గ్రామసభలు 3వ తేదీన గన్నారం, తిరుమలయ్య పెల్లి, 04 తేదీన కొండూరు, బురహాన్ పల్లి,5 వ తేదీన కేశవాపురం, కొలను పెల్లి, 6వ తేదీన గట్టికల్లు, ఉకళ్ళు9 వ తేదిన మోరిపిరాల, మైలారం10 వ తేదీన పెరికవేడు, కొత్తూరు,11వ తేదిన పోతిరెడ్డిపల్లి, సన్నురూ, 12 వ తేదీన కాట్ర పెల్లి, సన్నూర్, 13వ తేదీన జగన్నాధపల్లి, కొండాపురం,16వ తేదీన రాయపర్థి,17 రాయపర్తి మండల కేంద్రంలో నిర్వహించబడునని ఈ గ్రామ సభలకు గాను రెవెన్యూ సిబ్బందిని రెండు టీములుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహా పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సిరికొండ




**టేకుమట్ల జూన్ 01 ప్రజాజ్యోతి :** టేకుమట్లమండలంలోని అంకుషా పూర్, సోమనపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహా పున ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని శ్రీ అభయాం జనేయ స్వామి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ హనుమంతుడు హిందూసంస్కృతిలో అత్యంతగౌరవ నీయమైన దేవుళ్ళు ఒకరు. అపాంమైన బలం, అచంచలమైన భక్తి మరియు అపరిమిత జ్ఞానానికి ప్రసిద్ధి చెందిన హనుమాన్ జీ హిందూ పురాణాలలో మరియు ఆధ్యాత్మిక అభ్యాసాలలోముఖ్యమైన పాత్ర పోషించాడని అన్నారు. రెండు గ్రామాల ప్రజలను శ్రీ అభయాంజనేయుని శుభ ఆశీస్సులు కలిగి సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ పోతనవేని ఐలయ్య, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్ యాదవ్, నందికొండ రామ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ మారం లింగారెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు తోట వినయ్ సాగర్, దేవేందర్ పటేల్,వీసం బారత్ రెడ్డి,పిన్నింటి మణిదీప్ రావు, గిరవేణి భాస్కర్,పెంట రమేష్,పెద్దోజు రమణాచారి,మంద రవి,అశోక్,చిక్కుల రవి,మేకల శ్రీకాంత్,గిర వేణకిరణ్,అంతనగిరి దేవేందర్,మేకల అనిల్,మరియు ఉమ్మడి గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సిరికొండ




**టేకుమట్ల జూన్ 1 ప్రజాజ్యోతి :** టేకుమట్లమండలంలోని ఆశిరెడ్డిపల్లె గ్రామంలో ఇటీవల మరణించిన పెద్దవేని రమేష్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి. వారివెంట బిఆర్ఎస్ నాయకులు పోతన వేణి ఐలయ్య, నందికొండ రామ్ రెడ్డి, ఊద్ధమారి మహేష్, తోట సాగర్,నేరెళ్ల రామకృష్ణ,జక్కుల కిరణ్,శంకర్,రమేష్, కిరణ్,రాజయ్య,శీను, రాజిరెడ్డి,బిక్షపతి, వెంకన్న,మహేందర్, శ్రీనివాస్,రాజకొమురు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**దామెర, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 లో పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు ఆదివారం ఊరుగొండ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యా బుద్దులు నేర్పించిన గురువులను కలుసుకుని వారికి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ.. విద్య ప్రతి ఒక్కరినీ ఉన్నత స్థాయిలో నిలుపుతుందని అన్నారు. చదువుకున్న పాఠశాలను, చదువు చెప్పిన గురువులను మార్చిపోకూడదని అన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని పూర్వ విద్యార్థుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రాజు, రామబ్రహ్మం, శ్రీనివాసరావు, ధర్మారావు, అంతం రాజు, రవీందర్, సుదర్శన్, సోమయ్య, శ్రీమతి రాధ, గోవర్ధన్, జాకీర్ అలీ, జహంగీర్, రవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- దామెర మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ విడుదల



**దామెర, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మిదేవి తెలిపారు. దామెర మండములోని అన్ని గ్రామములలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మిదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభ తేదీలను ప్రకటించారు. ఆయా గ్రామాల రైతులు తమ యొక్క భూ సమస్యలను దరఖాస్తు రూపంలో సమర్పించాలని తాహసిల్దార్ తెలిపారు. జూన్ 3 నుండి 16 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 3 న దామెర గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, 04 న సింగరాజుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జూన్ 5న ల్యాదేళ్ళలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జూన్ 6న కోగిల్వాయిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జూన్ 9న వెంకటాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 10న ముస్త్యాలపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 11 న ఒగ్లాపూర్‌లోని గ్రామ పంచాయతీ ఆవరణ, 12న పసరగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 13న పులుకుర్తిలోని రైతువేదిక, 16న ఊరుగొండలోని రైతువేదికలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ప్రపంచ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్‌గా సిద్ధూ అప్పని



**భీమదేవరపల్లి జూన్ 1 ప్రజాజ్యోతి :** ప్రపంచ మానవ హక్కుల సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర కమిటీలో భీమదేవరపల్లీ మండల వాసి,హన్మకొండ జిల్లా వర్కింగ్ జర్నలిస్టు గా విధులు నిర్వహిస్తున్న అప్పని సిద్ధూటసిద్ధేశ్వర్ ను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ఛైర్మన్(యువజన విభాగానికి)గానూ నియమిస్తూ ప్రకటన విడుదుల చేసిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ చైర్మన్ ,ఎం.డి.సుబ్బారెడ్డి. సిద్దు ఎన్నిక పట్ల మండలంలోని పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు సేవలందిస్తామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాసం రుణాలు అరులైన పేదవారికా? లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకేనా?



**భీమదేవరపల్లి జూన్ 1 ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇండ్లు రాజు యువ వికాసం రుణాలు అరులైన పేదవారిక లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకేనా అని భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో దొందు దొందే అని తేటతెల్లం అయింది. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నిజమైన అరులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలను ఇస్తున్నామని ఇది ప్రజా ప్రభుత్వం అని చెబుతు మండలంలోని 24 గ్రామాల్లో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరంగానే లబ్ధిదారుల ఎంపిక కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేపట్టడం అరులైన పేదలకు మొండిచేయి చూపి పేదలను పేదలుగానే వదిలేయడం ఎంతవరకు సమంజసం అవుతుందో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టిసారించి లబ్ధిదారుల ఎంపికపై పునః సమీక్ష చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు.

# తాటిచెట్టుపై నుండి జారిన గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**భీమదేవరపల్లి జూన్ 01 ప్రజాజ్యోతి :** తాటి చెట్టు పై నుండి జారిన గీత కార్మికునికి తీవ్ర గాయాలు అయినట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. మండలంలోని కొత్తకొండ గ్రామపంచాయతీ పరిధిలో గల తాళ్ల పెల్లి శ్రీకాంత్ 35 అనే గీత కార్మికుడు తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో జారిపడగా తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన హనుమకొండ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. బాధితుని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

# వరంగల్ ఆఫీసర్ క్లబ్‌లో మేనేజర్ ముసుగులో అక్రమాలు


- నిందితులను అరెస్ట్ చేసిన సుబేదారి పోలీసులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 01, ప్రజా జ్యోతి :** గోలి గోపాల్ రెడ్డి 2015 సం.లో వరంగల్ ఆఫీసర్ క్లబ్‌లో అప్పటి జాయింట్ సెక్రెటరీ ద్వారా మేనేజర్‌గా జాయిన్ అయినాడు. సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశతో పలువుడి దగ్గర డబ్బులు తీసుకొని ఫేక్ మెంబర్షిప్లు ఇస్తూ క్లబ్‌కు అన్యాయం చేసినట్లు క్లబ్ సభ్యులు సుబేదార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది దానిపై పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడం పట్టుకోవడం నిందితులైన గోలి గోపాల్ రెడ్డి సుమారు రూ. 1,30,00,000/, అలాగే చెరుకు వెంకట రాజీరెడ్డి సుమారు రూ. 60,00,000/- మరియు పొడిశెట్టి రవీందర్ సుమారు రూ.10,00,000/-, క్లబ్‌లో ఎంట్రీ పెట్టకుండా వారి స్వంత అవసరాలకు వాడుకున్నట్టుగా క్లబ్ కమిటీ నివేధిక సమర్పించినది. ఈ ముగ్గురు కుమ్మక్కు అయ్యి మొత్తంగాను రూ.2,00,00,000/- క్లబ్‌లో ఎంట్రీ పెట్టకుండా వారి స్వంత అవసరాలకు వాడుకున్నారు. వీరు సుమారు 145 సభ్యులకు మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకున్నారు. ఈ విషయంలో వారి మీద సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినదని తెల్పి వారు ముగ్గురు కలిసి క్లబ్ వాళ్ళతో మాట్లాడుకుందామని ఆఫీసర్ క్లబ్ కి రావడం లో, సుబేదారీ పోలీస్ వారు వచ్చి వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఎస్ఐ రామ రావు, ఎస్ఐ వేంకటేశ్వర రావు, పోలీస్ సిబ్బంది శ్రీనివాస స్వామి, ఉమేశ్, దేవేందర్ లను అభినందించిన సుబేదారి సీఐ పి.సత్యనారాయణ రెడ్.

# జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులు

- భూ భారతిలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం
- ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నా తహసీల్దార్


ER:

In the reference 1st read above, the Government of Telangana ha[s] [ann]ounced the commencement of the Telangana BhuBharati (Record of Right[s in L]and) Act, 2025 on 14-04-2025.

In the reference 2nd read above, the District Collector, Jangaon ha[s issu]ed instructionsfor implementation of the Act by conducting Revenu[e Sada]ssulu from 03-06-2025 to 20-06-2025 in Kodakandla Mandal.

In this regard, the following teams have been constituted for conducting the [Reve]nue Sadassulu in an effective manner.

| Team Members | Supervising Officer | Village | Date | Venue |
|---|---|---|---|---|
| 1. A.Padmaja, Naib Tahsildar, 2. K. Suman, Sr. Asst. 3. A.Srinivas, ASO 4. B.Venkatesh, Jr.Asst. 5.G.Ramesh, Jr.Asst 6.S.Nagamani, Jr.Asst 7.K.Pradeep, Jr.Asst 8.Damodar, Jr.Asst 9.Aruna,R.A 10.Raghu, R.A 11. VRAs concerned | K.Chandra mohan, Tahsildar | Regula | 03.06.2025 | MPPS, Regula |
| | | Rangapuram | 04.06.2025 | MPPS, Rangapuram |
| | | Narsingapuram | 05.06.2025 | UPS,Narsingapuram |
| | | Edunuthala | 06.06.2025 | Raithu Vedika, Edunuthala |
| | | Pakhala | 09.06.2025 | MPPS,Pakhala |
| | | Ramavaram | 10.06.2025 | Raithu Vedika, Ramavaram |
| | | Mondrai | 11.06.2025 | MPPS,Mondrai |
| | | Laxmakkapally | 12.06.2025 | Grama Panchayat, Laxmakkapally |
| | | Kodakandla | 13.06.2025 | Raithu Vedika, Kodakandla |
| 1.Anil,Jr.Asst 2.Sony, R.A 3.Ravi, Dhubharathi Opetar 4.Upender,VRA 5.Sai,VRA | (Applications Online Entry Team) | | | |

**కోడకండ్ల రూరల్,జూన్ 01(ప్రజా జ్యోతి):** కోడకండ్ల మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ కే.చంద్రమోహన్ తెలిపారు. భూ సమస్యల శాస్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామాల ప్రజలు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

షెడ్యూల్ వివరాలు: జూన్ 3- రేగుల, జూన్ 4- రంగాపూరం,
జూన్ 5- నర్సింగాపురం, జూన్ 6- ఏడునూతుల
జూన్ 9- పాఖాల, జూన్ 10- రామవరం
జూన్ 11- మొండ్రాయి, జూన్ 12- లక్ష్మకపల్లి
జూన్ 13- కోడకండ్ల

# కొండూరులో అక్రమ చర్చ్ నిర్మాణాన్ని వ్యతిరేకించిన గ్రామ ప్రజలు

అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ రాయపర్తి తాసిల్దారుకు ఎస్సైకి వినతి పత్రం.



**రాయపర్తి జూన్ 1 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణం చేపట్టిన చర్చ్‌ను వెంటనే నిలిపివేయాలని కోరుతూ, కొండూరు గ్రామస్తులు స్థానిక తహసిల్దార్‌కు మరియు రాయపర్తి ఎస్సై కి ఆదివారం వినతిపత్రం అందజేశారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని చట్ట విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణాన్ని ఆపవలసిందిగ కోరారు. ఈ వినతి అందించే కార్యక్రమంలో గ్రామ యువత: పుల్ల రవీందర్, పంతంగి రేవంత్, జక్కుల సందీప్, ల్యాదల్ల ప్రశాంత్, పోర్ల మహేష్, జిట్టబోయిన రాజు, ఈరెడ్డి భరత్. నాగపురి విజయ్. పోలె వంశీ.దాసరి భాస్కర్. పూస అజయ్. అబ్బోజు రాకేష్. శీల రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

తుంగతుర్తి, జూన్ 1,(ప్రజా జ్యోతి): భువనగిరి మాజీ ఎంపీ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో



మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామిలయం చైర్మన్ ఏనగందుల సంజీవ, కాంగ్రెస్ నాయకులు కటకం సూరయ్య, బత్తుల జలంధర్, వీరబోయిన రాములు, అంబటి రాములు, మైనార్టీ సెల్ నాయకులు ఎండి.అబ్దుల్ షేక్ కరీం, మల్లెపాక సుమన్, మరికంటి అశోక్, బొంకూరి నాగయ్య, మంగళపల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

చండూర్ జూన్ 1 ( ప్రజా జ్యోతి): చండూరు మండలం అధ్యక్షులు కోరిమి ఓంకారం %ఉ% మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంత





చంద్రశేఖర్ గౌడ్ రక్తదానం చేయడం జరిగింది. చండూరు మున్సిపాలిటీ యువకులకు ఆదర్శంగా మొదట అధ్యక్షతన చేసి ప్రోత్సాహం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోల వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఛీఫ్ సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శుజాఉద్దీన్, పల్లె వెంకన్న, ట్రస్టు అధ్యక్షులు కోడి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ కావలి ఆంజనేయులు, కోడి గిరిబాబు, కల్లికొండ జనార్ధన్, నల్గొంటి మల్లేశం, అబ్బనబోయిన లింగయ్య, బూతరాజు ఆంజనేయులు, మేకల వెంకన్న, రాములు, లక్ష్మణ్, ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, గంధ వెంకట్ గౌడ్, రామ్మూర్తి, బొమ్మర యాదయ్య, కల్లెట్ల మారయ్య, ఎలక్షన్, జాన్ రెడ్డి, బీమనపల్లి శేఖర్, పున్నా ధర్మేందర్, కట్ల భిక్షం, విష్ణువర్ధన్ రెడ్డి, మహిళా నాయకులు పందిరి రాధ, కారింగు పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## నెలలు గడుస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందని జీతాలు

**ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వెంటనే జీతాలు ఇప్పించాలి – బిసి నాయకుడు లింగంగౌడ్**



మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజాజ్యోతి ): నెలలు గడుస్తున్న వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకొని జీతాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల్లో మెజార్టీగా బడుగు బలహీన వర్గాల ప్రజలే ఉంటారని ఎస్సీ,ఎస్టీ,బీసీ హాస్టల్ లలో,గురుకుల ల్లో పనిచేస్తున్న వర్కర్లకు కొన్ని నెలలుగా జీతాలు రాకపోతే ఎన్ని ఇబ్బందులు పడతారో ఒకసారి రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని అన్నారు.గొడ్డు చాకిరీ చేయించుకుంటు సమయానికి జీతాలు ఇవ్వకపోవడం సరి కాదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సకాలంలో జీతాలు ఇచ్చి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలన్నారు.

## ఘనంగా ఉజ్వల జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**15 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 01(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో 2008–10 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన అన్ని గ్రూపుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.15 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పాలకులు మారినా అభివృద్ధి జాడలేదు..!

**హామీలను అమలు చేసి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి: మాజీ ఎమ్మెల్యే జూలకంటి**

మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజాజ్యోతి ): పాలకులు మారినా విధానాలు మారటం లేదని, నేటికి రాష్ట్రంలో అభివృద్ధి జరగటం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలోమాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని, ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలు ఉన్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపుల సహకారం అందించడం లేదని ఆరోపించారు. విభజన హామీలు కూడా అమలు కావడంలేదన్నారు గత ప్రభుత్వం అవలంబించిన విధానాలే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. దీని వలన రాష్ట్రం లో పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంఅందుటంలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవా లన్నారు. గత ప్రభుత్వం,ఈ ప్రభుత్వం ఇప్పటివరకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయలేదన్నారు. మహిళలకు ఇచ్చే మహాలక్ష్మి పథకం, పెంచుతామన్న ఆసరా పెన్షన్ ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని, నిరుద్యోగ భృతి అమలు చేసి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్య, వైద్యరంగాలను నిర్వీర్యం చేస్తున్నదని, ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్నదన్నారు. అతిపెద్ద వ్యాపార రంగంగా విద్యా, వైద్య రంగాలను మార్చారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో గ్రామపంచాయతీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది అసంఘటితరంగ కార్మికులు ఉన్నారని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని




కోరారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని లిఫ్టుఇరిగేషన్ ల నిర్వహణ,బాధ్యత చేపట్టడం లేదన్నారు. కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని దాని ఫలితంగా ప్రజల తీవ్ర అసంతృప్తిలో ఉన్నారన్నారు రు. పేద ప్రజల అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రం అభివృద్ధిసాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు పారేపల్లి సత్యనారాయణ రావు, లింగయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి దత్త ఆశ్రమంలో నూతన రథ ఆవిష్కరణ వేడుకలు

మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో దాతల





సహకారంతో ఏర్పాటు చేసిన శ్రీ షిర్డీ సాయినాథుని నూతన రథం ఆవిష్కరణ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి ఆధ్వర్యంలో నూతన రథ పూజ శాస్త్రోక్తంగానిర్వహించారు. భక్తులంతా కలిసి నూతన రథాన్ని ఆలయంలోని గోశాల చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్ ,ప్రధాన కార్యదర్శి నరేందర్,కోశాధికారి మట్టయ్య, సోమన్న, జగన్నాథరావు, జానకి రాముడు, శ్రీనివాస బాబు, రవి,విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, అరుణ సీత, శారద, కళ్యాణి, భవాని, రమాదేవి సుకన్య తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కనుల పండుగగా రథోత్సవంలో పాల్గొన్నారు.

## దేవుడిని కుల, మతాలకు పరిమితం చేయడం విచారకరం

**సర్వేశ్వరపురంలో త్రైత సిద్ధాంత గ్రంథాల ఇంటింటి ప్రచారం**

కోదాడ రూరల్ జూన్ 01 (ప్రజా జ్యోతి ) ఎక్కువ మంది తమ స్వార్థం కోసం దేవుడిని కుల, మతాలకు పరిమితం చేస్తూ ప్రజలకు బోధనలు చేయడం అత్యంత విచారకరం అని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ సభ్యులు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామ శివారు సర్వేశ్వరపురంలో త్రైత సిద్ధాంత





గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. దేవుడు కుల, మతాలకు అతీతుడు అన్నారు. కలియుగంలో మతాలు ఏర్పడ్డాయని, లక్షల సంవత్సరాల క్రితమే భారతదేశంలోని ప్రజలు దేవుని జ్ఞానం తెలుసుకొని అర్థవంతంగా జీవించారన్నారు. కాలక్రమంలో ధర్మాల స్థానంలో అధర్మాలు వచ్చిచేరాయన్నారు. నేడు చాలా మంది తమ మతమే గొప్ప అని, తమ దేవుడే గొప్ప అని భావిస్తూ ఇతర మతాల వారి పట్ల ద్వేష భావాన్ని కలిగి ఉండడం దురదృష్టకరం అన్నారు. దేవుని జ్ఞానం ప్రజలకు తెలియాలనే సదుద్దేశ్యంతో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత, బైబిల్, ఖురాన్ గ్రంథాలకు వివరణ ప్రాయడంతో పాటు 100కి పైగా గ్రంథాలు రచించాన్నారు. త్రైత సిద్ధాంత గ్రంథాలు సత్యసమేతంగా దేవుని జ్ఞానాన్ని మనిషికి పరిచయం చేస్తాయన్నారు. ఇంటింటి ప్రచారంలో ముత్తవరపు శైలజ, వందన, వంగాల మహేష్, విజయ, జాస్తి శివరామకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి జూన్ 1 (ప్రజా జ్యోతి): ఒకప్పటి బాల్య స్నేహితులంతా 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు తీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు... తమ చిన్ననాటి స్నేహితులను తలుచుకుంటూ ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి భవనంలో శ్రీ విద్యా భారతి పాఠశాలలో చదివిన 2000– 20001 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఒక్కసారిగా స్నేహితులు కలుసుకోవడంతో కరచాలనలతో కౌగిలింతలతో నెమరు వేసుకుంటూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు. ఎన్నో భావోద్వేగాల మధ్య తమకు దొరికిన మధుర క్షణాలను ఆనందంగా గడిపారు. ఏదో తెలియని ఆనందం వింత అనుభూతుల మధ్య వారంతా కలిసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. జీవిత పోరాటంలో పాఠశాల విడిచిన అనంతరం తాము ఈ ఉన్నత స్థితికి కారణం ఉపాధ్యాయులు బోధించిన బోధనలతో పాటు వారి సూచనలు పాటించడం వల్ల తాము ఈ స్థితికి చేరుకున్నామని తెలిపారు. 25 సంవత్సరాల తర్వాత మిత్ర బృందం ఒక దగ్గరకు చేరుకొని తమ వయసు హోదాలను మరిచి ఆనాడు చేసిన చిలిపి పనులను నెమరేసుకుంటూ గురువుల దండనలను వారి ఆప్యాయతను గుర్తుచేసుకొని ఉత్సాహంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తాము ఉన్నత స్థితికి ఎదుగుదలకు ఉపాధ్యాయులు అందించిన చదువు క్రమశిక్షణ అని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రేమ ఆప్యాయత క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ పెడితే ఉన్నతమైన అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు ఎండి నసీరుద్దీన్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,శాల పెల్లి సోమన్న, పందిరి మల్లయ్య, కోట వెంకట గోపాల్, గుండగాని రాములు గౌడ్,సుదగాని మల్లేష్, ఆర్ శ్రీనివాస్ బుర్ర శ్రీనివాస్. సుదగాని మల్లేష్ పూర్వ విద్యార్థులు గాజుల నరేష్, బొంకూరి రమేష్, బింగి శ్రీకాంత్,ఉపేంద్ర చారి, పవన్ కుమార్,సైదులు, శ్రవణ్ కుమార్,గుండగాని సరిత,తుమ్మ రాధిక,రచ్చ ఉమా, ప్రేమలత,జలగం ప్రవంతి,పంజాల రమేష్, రమేష్, బైరోజు రమేష్,అశ్విని, సురేష్,ఉమేష్,సంతోష్, లింగయ్య, పవన్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...!

మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజాజ్యోతి ): సేవా దృక్పథంతో నిర్వహించే ఉచిత వైద్య



శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయిత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కోరారు.ప్రతినెల మొదటి తారీకు న మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం లో భాగంగా జూన్ నెల మొదటి తారీకు రోజు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్, జనయిత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్,కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకుని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు . మిర్యాలగూడ పట్టణంలోని ప్రముఖ వైద్యులుబాడీ రాజు, బాలాజీ , తులసిరామ్, మోయిస్,మెడికల్ ఆఫీసర్ విజేందర్,రవి,నాగు నాయక్, డాక్టర్ వికాస్ లు మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలలో పాల్గొని తమకున్న జబ్బులు తెలుసుకొని వాటికి సంబంధించిన ఉచిత సలహాలు సూచనలు తీసుకొని కొద్దిపాటి మందులతో జీవిత కాలాన్నిమెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి ఎంతోమంది సభ్యులుగా చేరి తమ సంస్థకి చేయూతనిస్తామని తెలియజేయడం జరిగిందని మునీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్,సత్యనారాయణ, నరేందర్ గౌడ్,చిన్న వెంకన్న, వడ్డే రాజు, ఆది రెడ్డి జానకి రామ్ రెడ్డి, రత్నం, ఇద్దయ్య, కోడి రెక్క మల్లయ్య, మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్ కార్యాలయం లో సమీక్షా సమావేశం

**ముఖ్య అతిధిగా హాజరైన కమిషనర్ రామలింగం**

భువనగిరి,జూన్ 1(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం యందు అభివృద్ధి చేయుట,వన మహోత్సవం, నిర్వహించుట,ప్రొఫైలింగ్ ఆఫ్ వేస్ట్ పిక్కర్స్, క్లోరినేషన్ టెస్ట్ నిర్వహించడం మొదలగు పనులను పట్టణంలో అమలు చేయుటకు గాను,వాటి అధికారులకు



అధికారులు మరియు సిబ్బందితో కమీషనర్ జి. రామలింగం,సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్, మాట్లాడుతూ,ఇట్టి 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొత్తం,51 యాక్టివిటీస్ కలవని తేది. 02.06.2025 నుండి తేది.10.09.2025 వరకు సదరు ఆక్టివిటీస్ నిర్వహించబడతాయని అందులో భాగంగా ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ పరణమైన పనులు,పెద్ద మురికి కాలువలు,నాలాలు సోషల్ మీడియా క్యాంపెయిన్ తడి,పొడి చెత్తలపై ఇంటింటికి అవగాహన సమావేశాలు,వాల్ పెయింటింగ్స్,పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ, దోమల నివారణ, పరిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్స్, ర్యాలీలు నిర్వహించడం, స్వచ్ఛ కాంపిటీషన్, అవార్డులు, క్విజ్ కాంపిటీషన్,పెయింటింగ్స్, రంగోలి కాంపిటీషన్, ఆర్ ఎగ్జిబిషన్,భువన సర్వీస్,ట్రేడ్ లైసెన్స్ గుర్తించుట, ఇంటి నల్ల కనెక్షన్లను ఆన్లైన్ చేయుట, మహిళా సంఘాల ప్రొడక్ట్ మేలా, స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, వీధివిక్రయదారుల సంఘాలు ఏర్పాటు,చేయుట,మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజ్ ఇప్పుట, స్ట్రీట్ వెండింగ్ జోన్లను సమీక్షించుట,కొత్త మహిళా సంఘాలు ఏర్పాటు చేయుట, ఓవర్ హెడ్ టాంక్స్ శుభ్రం చేయుట,లోతట్టు ప్రాంతాలు మరియు పోతోల్స్,పూడ్చుట, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం,శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించడం,మురికి కాలువలమరియు నాలాలపై మెష్ ఏర్పాటు చేయుట, జంక్షన్స్ అభివృద్ధి చేయుట, అనిమల్ బర్త్ కంట్రోల్ బర్త్ పై క్యాంపె యిన్ నిర్వహించుట,ఇంకుడు గుంతల నిర్మాణం చేయుట, చిల్డ్రన్ పార్క్




మరియురిసోర్స్ పర్సన్లకు,కమిషనర్ దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఇట్టి వంద రోజుల ప్రణాళికలో అధికారులు,సిబ్బంది అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో అమలు చేయాలని మరియు ప్రజా ప్రతినిధులు,పట్టణ ప్రజలు ప్రజలందరూ కూడా ఇందుకు సహకరించాలని పిలుపుని వ్వడం జరిగింది.

## స్వార్థ రాజకీయాల కోసమే బిఆర్ఎస్ నాటకాలు..?

– జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



రామారెడ్డి ,జూన్ 01 (ప్రజా జ్యోతి) స్వార్థ రాజకీయాల కోసమే కల్వకుంట్ల కుటుంబం లేఖల నాటకాలు ప్రారంభించిందని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బి ఆర్ ఎస్ కు తగ్గుతున్న ఆదరణను, కల్వకుంట్ల కుటుంబంలో కుటుంబ కలహాలు, ప్రతిపక్ష హోదాలో వైఫల్యాన్ని , అవినీతిపై జరుగుతున్న విచారణను ప్రజల దృష్టి మళ్లించడానికి బి ఆర్ ఎస్, కల్వకుంట్ల కుటుంబం నాటకాలను ప్రారంభించిందని ఇది ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. త్వరలో వీరి నాటకాలు బయటపడతాయని, మరోసారి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న రాజకీయ కుటుంబ కలహాలను ప్రజలపై రుద్దుతామంటే ఊరుకునేది లేదని సరైన సమయంలో తగిన బుద్ధి చెప్తామని మోహన్ రెడ్డి హెచ్చరించారు.

## తెలంగాణ మైనార్టీ గురుకులాల్లో అడ్మిషన్లు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 01. తెలంగాణ మైనారిటీ గురుకులాల్లో అడ్మిషన్లు ప్రారంభం అయినవి బాలికలకు నాణ్యమైన పౌష్టిక ఆహారము ఇస్తూ ఉచిత విద్యను అందిస్తున్నారు ఈ పాఠశాలల్లో 5వ తరగతిలో, మైనారిటీ, ఇంటర్ ఎం.పీ.సీ మైనారిటీ ,బై.పి.సి మైనారిటీ కొన్ని సీట్లు,6వ తరగతిలో కొన్ని మైనారిటీ సీట్లు కలవు అని ప్రిన్సిపాల్ ధనలక్ష్మి అన్నారు ఆసక్తిగల విద్యార్థినిలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ ధనలక్ష్మి తెలిపారు.



## కిచెన్ షెడ్ నిర్మాణం కోసం రూ. 10 లక్షల మంజూరు

నాగిరెడ్డి పేట్,జూన్01(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలకు కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మేరకు కిచెన్ షెడ్ మరియు డైనింగ్ హాల్ నిర్మాణం కోసం గతంలో జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపామని,దానిని పరిగణలో తీసుకోని ఆదివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షల నిధులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నిధులతో విద్యార్థులకు త్వరలో కిచెన్ షెడ్ తో పాటు డైనింగ్ హాల్ అందుబాటులోకి తెస్తామని సూచించారు.పాఠశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కార్మిక వర్గం ఐక్యత సాధించాలి

– ప్రభాకర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు





కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 1: కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో టి యు సి ఐ సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మొదటి జిల్లా మహాసభల సందర్భంగా ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ముత్తన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి వర్గ సభ్యులు వి ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక విధులు విధానాలపై చేసే పోరాటలు విజయవంతం కావాలి అంటే అసంఘటిత కార్మికులందరూ ఏకమై వారి హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ప్రపంచ అభివృద్ధి, కార్మికుల పాత్ర రెండూ విడదీయలేనివి. కార్మికులు లేకుండా ఒక్క క్షణం కూడా ఈ ప్రపంచం మనుగడ సాగించలేదు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ, వారికి పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయి. కానీ మనదేశంలో కార్మికుల శ్రమకు గుర్తింపు లేకపోగా అడుగడుగునా అవమానాలే. శ్రమకు తగ్గ ఫలితం అటుంచి, కనీస వేతనాల ఊసు కూడా లేదు. ముఖ్యంగా గత 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయి. బీజేపీ నాయకత్వంలోని మోదీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది. పెట్రోల్, డీజిల్ గ్యాస్, ఉప్పు పప్పులు, మంచి నూనె వంటి నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచింది. పేద, మధ్యతరగతి ప్రజల వినియోగ వస్తువులపై, రోగుల మందులు, గోలీలపై, చివరకు పిల్లలు చదువులు, చాక్ పీసులు, పెన్సిల్ ల పైన కూడా టాక్స్ లు వేస్తున్నది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకోలేదు. పైగా వున్న ఉద్యోగాలను తొలగిస్తున్నది. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నది. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రతను దూరం చేస్తున్నది. కార్మికుల హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నది. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించివేస్తున్నది. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నది. అందులో భాగంగానే దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తెచ్చి అమలు చేయాలని చూస్తున్నది. కార్మికుల 8 గంటల పని విధానం రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చి, కార్మికులతో వెట్టిచాకిరి చేయించే కుట్రలు చేస్తున్నది. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యదేచ్ఛగా అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కేసిఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటు ఇటుగా కేంద్ర ప్రభుత్వ వైఖరినే అవలంబిస్తున్నాయి. కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మికవర్గం పైనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో, ముఖ్యంగా మన జిల్లాలో మున్సిపల్, గ్రామపంచాయతీ కేజీబీవీ, మోడల్ స్కూల్, మిషన్ భగీరథ, భవన నిర్మాణ, ఆటో %ఒ% మోటార్ వర్కర్స్, హమాలీ మరియు ఇతర రంగాలు ముఖ్యంగా బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం, వేతనాల పెంపు, ఉద్యోగ ఆరోగ్య భద్రత కోసం మన యూనియన్ రాజీ లేకుండా పోరాడింది. అనేక విజయాలు సాధించింది. మరెన్నో విజయాలను సాధించాల్సింది ఉంది. అందులో భాగంగానే గత పోరాటాలను సమీక్షించుకుని, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐజిల్లా ప్రథమ మహాసభను జరుపుకుంటున్నది. ఈ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, ఉద్యోగ, మేధావులు, వ్యాపార వర్గాలు, వివిధ సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ, రాష్ట్ర నాయకులు బి దేవారం, టి యు సి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేష్, జిల్లా నాయకులు ప్రకాష్ , అరవింద్ పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు అనిత, రాజేశ్వర్ ,బాబన్న, కిషన్, రమేష్, కిషోర్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు సురేష్, నరేందర్ ,అనిల్ రాందాస్ దామోదర్ నడిపి నరసయ్య రాజన్న ,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు సన్మానం



నాగిరెడ్డి పేట్,జూన్01(ప్రజాజ్యోతి):ఎల్లారెడ్డి నియోజకవర్గానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి),యంగ్ ఇండియా స్కూల్ మంజూరు చేయించినందుకు గాను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గానికి అభివృద్ధి చేస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ అని ప్రజా ప్రభుత్వంలో నియోజక వర్గం అభివృద్ధి పథంలో దూసుపోతుందని,ఎల్లారెడ్డి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం నియోజక వర్గ ప్రజల అదృష్టమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,విఠల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,విక్రాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## భిక్కనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక



ఎల్లారెడ్డి జూన్- 1(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండల భిక్కనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆదివారం విలేకరులతో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని నారాయణ, ఉపాధ్యక్షులు బ్యాగారి మైసయ్య, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి మహేష్, కార్యదర్శిగా ఘాంగారి ప్రసాద్, సోషల్ మీడియా ఇంచార్జిగా సత్యనారాయణలను కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ బలోపేతానికి, పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ రెడ్డి, వాసవిగౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

**పార్టీకి వ్యతిరేకంగా పాల్పడింది వారికి తొలగింపు**

కాంగ్రెస్ పార్టీలో ఉంది వాటికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎల్లారెడ్డి మున్సిపల్ ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుక్కల ప్రశాంత్ వార్డు అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ ఆదివారం విలేకరులతో అన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద సంవత్సరాల అనుభవం చరిత్ర కలిగిన పార్టీ అని, అలాంటి పార్టీలో ఎవరు క్రమశిక్షణ రహితంగా ప్రవర్తించిన చర్యలు తప్పవని అన్నారు.

# తెరవే రెండవ జిల్లా మహాసభలు విజయవంతం

– ఆద్యకళను పరిరక్షించుకోవాలి





కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 1: కామారెడ్డి తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెండవ మహాసభలను కర్షక్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా తెరవే అధ్యక్షులు సిరిసిల్ల గఫూర్ శిక్షక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలకు ముఖ్యఅతిథిగా ఆద్యకళ వ్యవస్థాపకులు ఆచార్య జయధీర్ తిరుమలరావు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించడం జరిగింది. తెరవే రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భాష,సాహిత్యం,సంస్కృతుల పరిరక్షణ కోసం తెరవే నిరంతరం కృషి చేస్తున్నదని అందులో భాగంగానే ఆచార్య జయదీర్ తిరుమలరావు ఆధ్వర్యంలో ఆద్యకళ ను స్థాపించడం జరిగిందని తెలిపారు.గత ఐదు దశాబ్దాలుగా తిరుమల రావు అలుపెరుగకుండా ఆదివాసీ, గిరిజన, జానపద కళాఖండాలు, పనిముట్లు, సంగీత వాద్య పరికరాలను సేకరించి భావితరాలకు వారసత్వంగా అందించేందుకు జీవితకాలం శ్రమించారని తెలిపారు.అలాంటి ఆద్యకళకు శాశ్వతంగా మ్యూజియం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తే కొంతమంది విద్యార్థులను ఎగదోసి ఆద్యకల ను వ్యతిరేకిస్తున్నారని, దీనిని తెరవే తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం, ప్రజాస్వామ్యవాదులు, కవులు,రచయితలు స్పందించి ఆద్యకళ ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆచార్య జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ తెరవే ఉద్యమ కాలం నుండి ప్రజల పక్షాన నిలబడిపనిచేస్తుందని, మారుతున్న సామాజిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రణాళికలను రూపొందించుకుంటూ కార్యక్రమాల రూపకల్పన చేస్తూ ఆచరణలో ఉంచాలని సూచించారు.తెరవే నిబద్ధతతో పని చేస్తున్నందునే గతంలో తెరవేను నిషేధించాలని ప్రయత్నించారని తెరవే ఏనాడు వెనుకంజవేయ లేదని తెలిపారు. మారుతున్న దేశకాల పరిస్థితుల్లో కవులు,రచయితలు మౌనంగా ఉండడం ప్రమాదకరమని మరింత నిబద్ధతతో కవులు కలాలతో చైతన్య పరుస్తూ ముందుకు నడిపించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.తెరవే తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే తెలంగాణ అస్తిత్వ,భాషా,సంస్కృతుల పరిరక్షణకు పూనుకోవాలని సూచించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య స్థాపకురాలు విమలక్క మాట్లాడుతూ సరిహద్దుల ఆవల శత్రువులతో శాంతి చర్చలు జరుపుతున్న పాలకులు దేశంలో తమ బిడ్డలతో చర్చలు జరపడానికి మాత్రం విముఖంగా ఉన్నారని తన బిడ్డలను తానే చంపుకునే స్థితికి దిగజారిందని దేశ సహజ వనరుల్ని,అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయటానికే ఆదివాసుల హక్కులను కాలరాస్తూ,మానవ హననానికి పూనుకున్నదని తెలిపింది.కవులు,రచయితల పాలకుల గుట్టును బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెరవే వివిధ జిల్లాల నుండి వచ్చిన రచయితలు మరియు గాజోజు నాగభూషణం, భూర్ల వెంకటేశ్వర్లు,ఉదారి నారాయణ,జి లచ్చయ్య,యాదగిరి ఆడెపు లక్ష్మణ్ ,ప్రేమ్ లాల్, నారాయణ గౌడ్,సి వి కుమార్, తోకల రాజేశం,నర్సింహారెడ్డి, మోహన్,లింగం,రామచంద్రం, విజయశ్రీ,మోహన్ రాజ్, రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పదోన్నతి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 1. కామారెడ్డి సీపీవోకు పదోన్నతి. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి(సీ పీవో) రాజారాం ప దోన్నతి పొందారు. ఆయన కరీంనగర్ జాయింట్ డైరెక్టర్ గా వెళ్తున్నారు. రాజారాం 2021 మార్చిలో కామారెడ్డి జిల్లా సీపీవోగా బాధ్యతలు చేపట్టారు. నాలుగేళ్లకుపైగా ఆ బాధ్యతల్లో ఉన్నారు. ఆయన స్థానంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న సుజాత పదోన్న తిపై రానున్నట్లు సమాచారం.



## 33ఏండ్ల తర్వాత అ'పూర్వ' కలయిక..!



నాగిరెడ్డి పేట్,జూన్01(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలో తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991-92 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను త్రిలింగ రామేశ్వర దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీరంతా 33 ఏండ్ల తర్వాత ఆదివారం ఒక్కచోటుకు చేరారు. చిన్నపిల్లల్లా మారి సందడి చేశారు. ఆడిపాడి గంతులేశారు. చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్నారు.ఉపాధ్యాయులను తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, ఆకిడి గంగారెడ్డి మాట్లాడుతూ 33 సంవత్సరాల తర్వాత మిత్రులందరికీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆ త్రిలింగ రామేశ్వర స్వామి సన్నిధిలో అందరం కలుసుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి బోనమెత్తిన లక్ష్మాపూర్



ఎల్లారెడ్డి జూలై 1 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లికి ఆదివారం బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామంలోని ప్రధాన వీధులగుండా బోనాల ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, బైండ్లోళ్ల విన్యసాల మధ్య ఊరేగింపు సాగింది. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ప్రతి ఏటా పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ గా వస్తుందని అన్నారు. అలాగే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికై విరాళం



మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 1. మాచారెడ్డి మండల కేంద్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు జరుగుచున్న అభివృద్ధి పనులను చూసి నరసయ్య భార్య విమల ముంబై వాస్తవ్యులు తమ వంతు సహాయముగా 5555/- ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు శ్రీనివాసాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా బోనాలు

నాగిరెడ్డిపేట్,జూన్01(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ట ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఇంటికో బోనం చొప్పున పెద్దసంఖ్యలో పాల్గొని పూర వీధులగుండా డప్పు చప్పుళ్ళు, బైండ్లోళ్ల విన్యసాల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దేవుళ్లపై ఒట్లు వేస్తాడు..ప్రజలకిచ్చిన మాట తప్పుతాడు

- - ఇదే సీఎం రేంత్ రెడ్డి నైజాం
- -మాజీ మంత్రి హరీశ్ రావు
- -జనుము, జిలుగు విత్తనాలు పంపిణీ చేయాలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం
- -అందాల పోటీలతో రాష్ట్రానికి చెడ్డ పేరు
- -ఉద్యమాలలో తిగుల్ ముందుంటుంది
- -తిగుల్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

జగదేవపూర్: జూన్ 01(ప్రజాజ్యోతి)
పూటకో మాట... పూటకో వేషం.. దేవుళ్లపై ఒట్టు వేసి రైతు రుణమాఫీ చేస్తానని రైతులను మోసగించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు తగ్గిన బుద్ధి చెబుతారని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తిగుల్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై మాట్లాడుతూ రైతులకు జనుము,జిలుగు, ఎరువులు, పత్తి విత్తనాలు పంపిణీ చెయ్యలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ వ్యవసాయ మార్కెట్ యార్డులను సందర్శించి రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నరో లేదా అని అధికారులతో రివ్యూ లు చేసే తిరిక లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అందాల భామల పోటీలు నిర్వహిస్తే ప్రజలకు చేసింది ఏమి లేదని, ఈ పోటీలతో రాష్ట్రానికి చెడ్డ పేరు వచ్చిందని విమర్శించారు. రైతులకు రైతు బంధు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఇచ్చిన రైతులకు అసలు ఎగ్గొట్టి కొసరు ఇచ్చారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు పేరుతో రైతుల





వద్ద నుంచి క్వింటాళ్లకు ఐదు కిలోల తరుగు తిస్తున్నారని ధ్వజమెత్తారు.సన్న వడ్లకు బోనస్ అని బోగస్ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 1.67 లక్షల ఉద్యోగాలు ఇస్తే, జాబ్ క్యాలెండర్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లలో పది వేల ఉద్యోగాలు ఇవ్వలేక పోయ్యడాని చెప్పారు. ఒక అబద్ధాన్ని కంపిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి వంద అబద్దాలు అడుతున్నారని పేర్కొన్నారు. ముసి సుందరీకరణ పేరుతో మధ్యలోనే చేతులు ఎత్తరన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో భూములు విలువ పెరిగితే రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత భూముల విలువ తగ్గి పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన వలన రాష్ట్రం నష్ట పోతుందని తెలిపారు.చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ సాధించి పదేళ్లు నిలబడితే రేవంత్ రెడ్డి పడగొట్టారని చెప్పారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళిత బంధు, బీసీ బంధుతో పథకాలతో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ యువ వికాసం పేరుతో వారి కార్యకర్తలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని మండిపడ్డారు.

**ఉద్యమాలకు చిరునామా తిగుల్**

తిగుల్ గ్రామం తెలంగాణకి ఆదర్శమని బీఆర్ఎస్ పార్టీకి గ్రామంలో తెలంగాణ భవనం కట్టడం గ్రామ టిఆర్ఎస్ నాయకులకు దక్కిందన్నారు. 17.84 లక్షలు ఖర్చుపెట్టి భవన నిర్మాణం కోసం యువకులు, కార్యకర్తలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. 1969 లో తొలి తెలంగాణ ఉద్యమానికి పోరాటం చేసిన ఘనత కూడా తిగుల్ గ్రామానికి దక్కిందన్నారు.

**సొంత గూటికి మాజీ ఎంపిపి**

జగదేవపూర్ టిఆర్ఎస్ మాజీ ఎంపీ బాలాజీ ఎంపీపీ మాలేశం గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధికారం కొలికి రాగానే డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్లో తనకు తగిన గుర్తింపు లేదని నాయకుల తీరుపాట్ల అసంతృప్తి చెంది ఆదివారం తిరిగి సొంత ఇంటికి చేరుకున్నారు మాజీ మంత్రి హరీష్ రావు బాలస్వామి గౌడ్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా బాల సంఘం మాట్లాడుతూ సొంత పార్టీలోనే తమకు గుర్తింపు ఉంటుంది అని సంతోషం వ్యక్తం చేశారు.

**కళాకారుడికి హరీష్ రావు సన్మానం**

తిగుల్ గ్రామానికి చెందిన ఉద్యమ కళాకారుడు సాంస్కృతిక సారధి కళాకారుడు పన్నీరు శ్రీనివాస్ కు ఇటీవల డాక్టరేట్, దళితరత్న అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు కళాకారుడు శ్రీనివాస్ ను వేదికపై శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. కళాకారుడు శ్రీనివాస్ మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

**బాల్ రెడ్డి సార్ సేవ అమోఘం**

తిగుల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాల్ రెడ్డి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. ఆదివారం మాజీ మంత్రి హరీష్ రావు బాల్ రెడ్డి సేవలను గుర్తించి వేదికపై జ్ఞాపికను అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదమూడు ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్య బోధన చేయడం అభినందీయమన్నారు. ఇలాంటి ఉపాధ్యాయుడు ఊరిలో ఉండడం గొప్పతనమని చెప్పారు. హరీష్ రావు సన్మానం చేయడంతో ఉపాధ్యాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు పాండుగౌడ్, బాలేశం గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అంజిరెడ్డి, భూమయ్య యాదవ్, కొండపోచమ్మ మాజీ చైర్మన్ లు ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాచర్ల నరేష్, సత్యం, కోటయ్య, నాగెల్లి శ్రీనివాస్ రెడ్డి, నూనె కుమార్, కవితా రెడ్డి, నాగరాజు, ఎల్లయ్య, కనకయ్య, మహేష్, ప్రకాష్, ఐలయ్య, కరుణాకర్ రెడ్డి, స్వామి, విజయ్, దుర్గారెడ్డి, గణేష్, మల్లేశం, ఆంజనేయులు, ఈశ్వర్, రాజు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, యాదగిరి తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

నర్సాపూర్/హత్నూర (ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించి,వేగవంతంగా పనులు చేపట్టాలని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని ఎల్లమ్మ గూడా, వడ్డేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గృహ నిర్మాణాల కలను నిజం చేస్తూ, పేదలకు నిజమైన న్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఇది కేవలం నిర్మాణమే కాదు, పేదల గౌరవానికి నిదర్శనం అని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పున:ప్రారంభం కావడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది పేద కుటుంబాలకు ఆదరణ లభించనుందని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవతరణ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

- తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్ల పరిశీలన
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి), 01 జూన్ :
జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆదివారం అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, కలెక్టరేట్ ఏవో యూనస్, సంబంధిత ఇతర అధికారులు సిబ్బంది తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.
ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జెండా ఆవిష్కరణ , ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రసంగం, శకటాల ప్రదర్శన, ప్రముఖులు, మీడియా, అతిథుల కోసం ఏర్పాటు చేసే సీటింగ్ గ్యాలరీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. డయాస్, అలంకరణ, మైక్, స్పీకర్స్, తాగునీరు, తదితరాలపై పలు సూచనలు చేశారు.
, జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక ప్రదర్శనలు, పోలీసుల గౌరవ వందనం, బ్యాండ్, బందోబస్తుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలు అట్టహాసంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టరేట్ సూపరిండెంట్లు, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హామీల అమలులో...

- సీఎం రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలం
- దొంగ కేసులు, దొంగ మాటలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్
- కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం
- మృతుడు కనకయ్య పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివిస్తాం
- బాధిత కుటుంబ సభ్యులకు రూ 5 లక్షల చెక్కు అందజేత
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలం కాగా, గత ప్రభుత్వ పథకాలకు కోతలు పెడుతున్నట్లు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి మక్తా గ్రామానికి చెందిన మృతుడు కనకయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ్ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేలూరు వెంకట్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సంతోష వెంకటేష్ తో కలిసి రూ 5 లక్షల చెక్కు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రజతోత్సవ సభ ఘనంగా జరిగినప్పటికీ దురదృష్టవశాత్తు కనకయ్య మృతి చెందడం బాధాకరమని



ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కనకయ్య పిల్లలు అన్విక, శాన్విక లను రెసిడెన్షియల్ పాఠశాలలో చదివించడంతోపాటు ఇల్లు నిర్మించి ఇస్తామని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పించగా, ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని అన్నారు. కార్యకర్తలు, ప్రజల్లో ఆత్మవిశ్వాసం, భరోసా కల్పిస్తూ ప్రతిక్షణం అండగా ఉంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి దొంగ కేసులు, దొంగ మాటలతో పబ్బం గడుపుకుంటుండగా, కెసిఆర్ కిట్టు, రైతుబంధు, పంట రుణమాఫీ వంటి పథకాలు అటకెక్కినట్లు విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రులను గాలికి వదిలేయగా, జహీరాబాద్ ఆసుపత్రిలో సెల్ ఫోన్ లైటు తో చికిత్స చేయడం సిగ్గుచేటని నిలదీశారు. కాగా గత కెసిఆర్ ప్రభుత్వానికి భిన్నంగా ఆసుపత్రుల్లో మందులు, సూదులు, డీజిల్ లేకపోవడం కాంగ్రెస్ పాలన తీరుకు అద్దం పడుతుందని ఎద్దేవా చేశారు. అయితే గజ్వేల్ లో రూ 30 కోట్ల వ్యయంతో వంద పడకల మాతా శిశు ఆసుపత్రి ప్రారంభించగా, వినియోగంలోకి తేవడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు బాధపడుతూ మార్పు కోరుకుంటుండగా, ఐదేళ్లపాటు ఈ దరిద్రపు పాలన తప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పిటిసి బాలు యాదవ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు రమేష్ గౌడ్, వేలూరి కృష్ణారెడ్డి, భీమ్ రెడ్డి, భాస్కర్ గౌడ్, లింగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి వ్యవసాయం కోసం కృషి చేయాలి

**వ్యవసాయం లో సాంకేతిక విజ్ఞానంను అలవర్చుకోవాలి**

**వ్యవసాయ శాస్త్ర వేత్తలు శివరామన్, శాలిని, శ్రీనివాస్, పిసి మీనా**

తొగుట జూన్01 (ప్రజా జ్యోతి ):
లాభసాటి వ్యవసాయమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వికసిత్ కృషి సంకల్ప అభియాన్



కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయ శాస్త్రవేత్తలు (%చీూాా=వీ%) పిసి మీనా, శివ రామన్, రమేష్ నాయక్, (%జ=×ణూ%) శాలిని, (%ఖఎఖ,ఔఖచీ×-ఖ×%) శ్రీనివాస్ లు పేర్కొన్నారు..
వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం లో భాగంగా మండలంలోని వెంకట్రావుపేట రైతు వేదికలో వారు రైతులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి లక్ష్యం తో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయం రోజు రోజుకు వొస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులకు మెలుకువలు అందించి వ్యవసాయ అభివృద్ధి లక్ష్యం గా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. %వీ ఎఱఠఅ% సైట్ లో మీ మొబైల్ నెంబర్ యాడ్ చేసుకోవడం ద్వారా వారం రోజుల వాతావరణ పరిస్థితులు ముందుగానే తెలుసుకోవడం జరుగుతుందన్నారు. హరిత విప్లవం మూలంగా రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడటం అలవాటు కావడం తో భూసారం దెబ్బతినడంతో పాటు రోగాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయం లో సేంద్రియ వ్యవసాయం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. సాంప్రదాయ వరి, పత్తి, మొక్కజొన్న స్థానంలో వాణిజ్య పంటలు సాగుచేయాలన్నారు..మండల వ్యవసాయాధికారి మోహన్ మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు భూసార పరీక్షలు చేసుకోవాలని, తద్వారా పోషక లోపాలను సరిచేసుకుంటే మెరుగైన దిగుబడులు సాధించికోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలకు వారు సమాధానం చెప్పారు%ఎ% కార్యక్రమం లో ఎఫ్ పీ సి చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి, ఏఇఓ సాయి కుమార్ తో పాటు రైతులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వాదించిన శ్రీనివాస్ రెడ్డి

తొగుట జూన్ 01 (ప్రజా జ్యోతి ):
నూతన వస్త్రాలంకరణలొ పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి.
తోగుట..తోగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట కాంగ్రెస్ నాయకుడు బెజ్జనమైన అనిల్ అనిత కుమర్తె నూతన వస్త్రాలంకరణ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు,ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాందారి లత నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి మాజీ సర్పంచ్ సిలువేరి రాంరెడ్డి,పాగల కొండల్ రెడ్డి,కిష్టయ్య,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి,సీనియర్ జర్నలిస్ట్ కృష్ణ గౌడ్,నాయకులు నిరంజన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,బి స్వామి,ప్రవీణ్,రవి,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు...

## సీపీఐ కార్యదర్శిగా అందే అశోక్ ఏకగ్రీవ ఎన్నిక..

చేర్యాల మే31(ప్రజాజ్యోతి):
భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) చేర్యాల మండల 13వ మహాసభలు షాదీఖాన ఫంక్షన్ హాల్ లో జరుగగా ఈమహాసభలో సీపీఐ చేర్యాల మండల కార్యదర్శిగా అందె అశోక్ ను 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సహాయ కార్యదర్శిలుగా కత్తుల భాస్కర్ రెడ్డి, రామగల్ల నరేష్, కోశాధికారిగా నంగి కనకయ్య, కార్యవర్గ సభ్యులుగా పొన్నబోయిన మమత, ఈరి భూమయ్య, పోషబోయిన పరమ శేఖర్, గూడెపు సుదర్శన్, ఆవుశర్ల కృష్ణ, బండారి సిద్ధయ్య, సత్తాల మహేష్, కర్రె ఆంజనేయులు, అరిగే కావ్య, బంగారు



ప్రేమ్ కుమార్, పోన్నబోయిన శ్రీనివాస్, నంగి సత్తయ్య, కడుదూరి పుల్లారెడ్డి, దండబోయిన కనకయ్య, చిగుళ్ల నాగరాజు, బూర సీతారాములు, ఎగుర్ల ఎల్లయ్య, మనేపల్లి కిష్టయ్య, శెట్టె శ్రీకాంత్, ఇమ్మడి శ్రీనివాస్,బండారి నర్సయ్య, గజ్జల సురేందర్, చుంచు అశోక్, ఎండి యాసీన్, సిద్ధిరాం భద్రయ్య, మీనుగు బాలరాజు 28 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, 261 పాత నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని, చేర్యాల పట్టణంలో అగ్నిమాపక స్టేషన్ ఏర్పాటు చేయాలని, పలు స్థానిక సమస్యలపై సభలో తీర్మానం చేశారు. ఎన్నికకు కృషిచేసిన సిపిఐ సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు మంద పవన్, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, చేర్యాల ప్రాంత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 01 :
సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ఆదివారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి మరియు రంగంపేట్ గ్రామంలో పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు మట్టి నమూనా సేకరణ విధానం మరియు మట్టి పరీక్షల వలన కలిగే లాభాలను వివరించారు. అలాగే వరి పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలైన కేఎన్ ఏమ్ 1638, ఆర్ఎన్ ఆర్ 15048, జె జి ఎల్ 24423, కేఎన్ ఏమ్ 118, ఆర్ఎన్ ఆర్ 28361 సాగు చేసుకోవాలి అని సూచించారు. మరియు వరి పంటనీ నష్టపరిచే కాండం తొలుచు పురుగు నివారణ గురించి నారు మరియు ప్రధాన పొలంలో యాజమాన్య పద్ధతులు వివరించడం జరిగింది. అలాగే రసాయన ఎరువులతో పాటు పచ్చిరొట్ట పంటలైన జిలుగు, జనుము, జీవన ఎరువులైనా



పి. స్. బి వాడుతూ అధిక దిగుబడి పొందవచ్చని వివరించడం జరిగింది. అలాగే ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయంలో జీవామృతం, బీజామృతం పాత్ర గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు రైతులకు ఏఫ్ పిఓ స్థాపన వల్ల కలిగే లాభాల గురించి వివరించడం జరిగింది. అలాగే వరిలో వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రైతులు విత్తనాలు కొనే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త డా. ఎన్. ప్రతాప్ రెడ్డి , ఎన్ బీపీజీఆర్ శాస్త్రవేత్త డా,, పి. ప్రనుష , ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్త డా,, బసవరాజు, కొల్చారం మండల ఏవో శ్వేత మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు నరేందర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 01: నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజ్ పల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకుడు నరేందర్ తండ్రి మంగ్య నాయక్ అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి ఆదివారం బచ్చు రాజ్ పల్లి గ్రామానికి చేరుకొని నాయకులు నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని తెలిపి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితో పాటు నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు సంపత్,మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజిజ్,పిఎసిఎస్ చైర్మన్ లు చంద్రం,బాపిరెడ్డి,,మాజీ చైర్మన్ కిష్టారెడ్డి, బచ్చురాజ్ పల్లి పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు నాగరాజు,రంజిత్ గౌడ్, స్వామి గౌడ్, లచ్చపేట రామ గౌడ్, నాయిని లక్ష్మణ్, మహేష్, ఫాజిల్, శివకుమార్ తదితరులు ఉన్నారు

## తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు మనవరాలు తొట్టెల కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, సయ్యద్పల్లి వెంకటయ్య, దోమ మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, మాజీ సర్పంచులు రాజిరెడ్డి, జగన్, వెంకటయ్య, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు రవి, ముకుంద శేఖర్, మీదిగడ్డ శ్రీనివాస్, రాయల వెంకటయ్య, నారాయణ, కృష్ణ, సంతోష్, బలాల తదితరులు పాల్గొన్నారు.

## డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి



**బషీరాబాద్ జూన్ 01 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కంసన్ పల్లి ( బి) మాజీ సర్పంచ్ అనురాధ వెంకట్ రెడ్డి మనుమడు డోలారోహణ కార్యక్రమం ఆదివారం రోజు ఎస్ ఎం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,ఏఎంసి డైరెక్టర్ మహేందర్ రెడ్డి. సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. మాజీ సర్పంచు భీమయ్య,అనూరాధ. విష్ణువర్ధన్ రెడ్డి, శంకర్ రెడ్డి. వెంకయ్య, వెంకట్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాల అలంకరణ



**మోమిన్ పెట జూన్ 1 ప్రజాజ్యోతి :** తల్లిదండ్రులకు పిల్లలు అపురూపమైన ప్రేమ కలిగి ఉండడం ఆప్యాయతతో పెంచుకోవడం వారికి చదువులు నేర్ప టం తల్లిదండ్రుల బాధ్యత ఉంటుందని మనకందరికీ తెలుసు పిల్లలకు వస్త్రాలంకరణ (పుట్టు పంచలు పుట్టొల్లెలు) చేయడం మన సాంప్రదాయాన్ని బట్టి తల్లిదండ్రులు చేయడం ఆనందకర మని అన్నారు మోమిన్పేట్ మండల పరిధిలోని బికేఆర్ ఫంక్షన్ హాల్‌లో దుర్గం చెరువు గ్రామానికి చెందిన కీర్తిశేషు లైన నర్సింలు భార్య యాదమ్మ మనుమండ్లు మనుమరాలు తండ్రి పల్లె అశోకుతల్లిపల్లెనాగలక్ష్మిపిల్లల పౌర్ణ శ్రీ, ఉషోదయ్ అభిజిత్ పిల్లలకు వస్త్రాలంకరణ కార్యక్రమాన్ని అంగారంగా వైభోగంగా నిర్వహించారు. రక్తసంబంధీకులు బంధువులు స్నేహితులు గ్రామాపెద్దలు గ్రామ ప్రజలు హాజరై పిల్లల వస్త్ర అలంకరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు పురోహితులు మంత్ర ఉచ్చారణలతో కార్యక్రమాన్ని జరిపారు అందరూ పిల్లలను ఆశీర్వదించి పిల్లలకు తెచ్చిన బహుమతులను అందజేశారు అనంతరం అన్నప్రసాదాలను స్వీకరించి వెళ్లారు.

## భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దీవెనలు ప్రజాలందరిపై ఉండాలి

**– వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ఆలయ ధర్మకర్తలు నల్లగండ్ల గ్రామం,గచ్చిబౌలి డివిజన్**



**శేరిలింగంపల్లి,జూన్ 01 (ప్రజాజ్యోతి) :** సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నల్లగండ్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా ఆలయ ధర్మకర్త, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్/హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ నిర్వహించారు. కల్యాణం విశిష్టత తెలియచేస్తూ ఒగ్గలో, పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు. టీపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ ముఖ్య సలహాదారులు మహమ్మద్ అలీ షబీర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి,ఎమ్మెల్సీ ఎం ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్,బొంతు శ్రీదేవి,పుష్ప నగేష్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు కాల్వ సుజాత, జేరిపేటి జైపాల్,మెట్టు సాయి కుమార్,టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి,నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ప్రచార కమిటి చైర్మన్,మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ,కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌతమ బుద్దుడి విగ్రహావిష్కరణ



**రాయికోడ్ జూన్ 1 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామంలో బౌద్ధ బిక్షులు భిక్షు సంఘ పాల్ బంతే గారిచే గౌతమ బుద్ధుడు విగ్రహావిష్కరణ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..గౌతమ బుద్ధుడు ప్రబోధించినటువంటి ఐదు పంచ సూత్రాలను మానవ జీవితంలో తప్పనిసరిగా పాటించాలన్నారు. మనుషులు అబద్దాలు ఆడకూడదు, నేరాలకు పాల్పడకూడదు,వ్యభిచారం చేయకూడదు ,మద్యపానాన్ని సేవించకూడదు, ఇతరుల పట్ల దయాగుణం కలిగి ఉండాలని అన్నారు. మనుషులలో పై లక్షణాలు ఆలంబించకపోవడం వలన సమాజంలో అత్యాచారాలు, మానభంగాలు ,దొంగతనాలు, దోపిడీలు,మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క మనిషిలో మార్పు రావాలి అన్నారు. బుద్ధుడు స్థాపించిన బౌద్ధమతం ప్రపంచంలో ఎన్నో దేశాల్లో విస్తరించిది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ సర్పంచ్ రవీందర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఇమ్మయ్య, బౌద్ధ బిక్షు అనిల్, మాజీ ఎంపిటిసి పందరి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ గౌని పెంటయ్య, సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల నాయకుడు బాబురావు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాజు, మచ్చేందర్,తదితరులు పాల్గొన్నారు.

# మమ్ములను అవమానిస్తే ఊరుకోం ఆగ్రహం వ్యక్తం చేసిన దళితులు

**– దళితులకు మద్దతుగా బెల్కటూరుకు తరలి వెళ్లిన ప్రజా సంఘాలు – నేడు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం**

**– సిపిఎం, కేవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ప్రకటన**



**తాండూర్ జూన్ 1ప్రజా జ్యోతి :** మమ్ములను ఇలాగే అవమానిస్తే ఇక ఊరుకునేది లేదంటూ ప్రజాసంఘాల నాయకులు అగ్ర కులస్తులను హెచ్చరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యం వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్, బుస్స చంద్రయ్య, కొత్తూరు చంద్రయ్యలు మాట్లాడుతూ తాండూర్ మండలం, బెల్కటూరు గ్రామములో పెళ్లి వేడుక అనంతరం నిర్వహించే ఊరేగింపు (భరత్) నిర్వహించే క్రమంలో దళితులను అవమానించిన అగ్రకులస్తులకు వ్యతిరేకంగా దళితులకు మద్దతుగా కెవిపిఎస్, సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్దతుగా నిలిచారు. బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం జరిగిన రోజు (భరత్ ఊరేగింపు) నిర్వహించే క్రమంలో అడ్డుకొని, దళితులపై నోటికొచ్చినట్లు మాట్లాడి అవమానించడం బాధాకరమ న్నారు. అంతేకాకుండా కులం పేరుతో దూషించి, దాడి చేసిన అగ్రకుల దూరహంకారులపై వెంటనే ఎస్సి, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వగ్రామంలో దళితులకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 ప్రకారం, సమానత్వం, 17 ప్రకారం కువివక్షతను నిషేద్ధాం, 21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలారాస్తున్నారని మండిపడ్డారు. ఘటన జరిగి 12 రోజులు గడుస్తున్న నేటికీ కూడ ఆ గ్రామాన్ని డీఎస్పి, సబ్ కలెక్టర్ ఎందుకు సందర్శించలేకపోయారని ప్రశ్నించారు. అదేవిదంగా ఆ గ్రామంలో



దళితులకు నేటికీ దేవాలయ ప్రవేశం లేదనేది ఇప్పుడు అర్థం అవుతుంది అన్నారు. దళిత, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో సోమవారం రోజు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జె.నరేష్, మానెప్ప, వెంకటేష్, గ్రామ యువకులు వినయ్ కుమార్, జె వెంకటేష్, నవీన్ కుమార్, యం.అశోక్,యం నవీన్ కుమార్,జి మధు,యం మహేష్, బిచ్చప్ప సైదులు ఉన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర సమన్వయకర్త హరినాథ్ రెడ్డి,**

**ధారూర్ జూన్ 01(ప్రజా జ్యోతి) :** శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం,కేరెల్లిలో గత 34 రోజులుగా నడుస్తున్న శ్రీ సత్యసాయి బాలవికాస్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశము ఆదివారం శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం కేరెల్లిలో జరిగింది. అయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత 34 రోజులుగా విద్యార్థులు యోగ,మెడిటేషన్ సంగీతం,తెలుగు చదవడం రాయడం,గణితం బేసిక్స్ కాలిగ్రఫీ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ మొదలైనవి విద్యార్థులు నేర్చుకోవడం సంతోషకరమని వీటితో పాటుగా క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగొచ్చని అన్నారు. ప్రతి ఆదివారం జరిగే బాలవికాస్ తరగతులలో వివిధ అంశాలు నేర్పించడం జరుగుతుంది క్రమం తప్పకుండా వస్తారు వారికి క్రమశిక్షణ కనబడుతుందని అన్నారు. కావున పిల్లలను తప్పకుండా బాలవికాస్ తరగతులకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నేర్చుకున్నటువంటి అంశాలను ప్రదర్శించడం జరిగింది. అనంతరం సాంస్కృతిక





కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి,తాండూర్ కన్వీనర్ శ్రీ వీరేశం,కేరెల్లి కన్వీనర్ శ్రీ రామకృష్ణారెడ్డి యాలాల కన్వీనర్ వీరేశం కేరెల్లి కేంద్రం ప్రధాన కార్యదర్శి ఎం,ప్రేమ్ కుమార్,అనంత రెడ్డి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శ్రీ సిద్దయ్య,శ్రీనివాస్,మల్లేశం శ్రీకాంత్,వంశీధర్ రెడ్డి,సేవాదళ్ సభ్యులు సాయి, రాజేందర్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి వెంకట్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, నరేష్, సంజీవరెడ్డి, మనోహర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, బాలవికాస్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కైతపురం జితేందర్ ఆధ్వర్యంలో ఆఫీస్ పెట్ డివిజన్ కార్యవర్గ సమావేశం



**శేరిలింగంపల్లి, మే (ప్రజాజ్యోతి) :** మియాపూర్‌లో భారతీయ జనతా పార్టీ హాఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, రాజమత అహల్యా బాయి హోల్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఈ నేలని, సంస్కృతిని, చరిత్రని, సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు అవతరించిన మహనీయురాలు, మహారాణి, మాల్వా సామ్రాజ్య రాజమాత, అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాల వేసి వందనాలు సమర్పించడం జరిగింది. ఈ సమావేశంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నూతన కార్యవర్గం ప్రకటించడం మరియు రానున్న రోజుల్లో నిర్వహించవలసిన ఇతర కార్యక్రమాలపై సమావేశం నిర్వహించడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ జేపీ నూతన కార్యవర్గంలో నియమితులైన నాయకులకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది, పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులుగా యమ్.వెంకటేశ్వర్లు, టీ.శివాజీ, టీ.ప్రసాద్ పాత్రో, శివ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిలుగా ఎన్.జగదీశ్వర్ గౌడ్,వీ. రాజు ముదిరాజ్, కార్యదర్శులు గోపి. గిరీష్మా, వై.రాజు యాదవ్, సాయి కళా,యమ్. వి.సుబ్బారావు, కోశాధికారిగా ఏ.సుభాష్, కార్యవర్గ సభ్యులుగా విజయ్ కుమార్, రామారావు, సుబ్బారెడ్డి, సాయి హర్షిత, నాగరాణి, రామ్ రెడ్డి,రాజు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, అశుత కులకర్ణి, అశోక్ ముదిరాజ్, నరసింహ చారి, మునికొండ రాజకుమార్, నరేష్‌కి నియామక పత్రాలు ఇచ్చి, వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం హఫీజ్ పేట్ డివిజన్‌లో ఎక్కువ సంఖ్యలో బీజేపీ సభ్యత్వం చేసిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి ని శాలువాతో సత్కరించి, మేమంటో ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ కే.రాఘవేంద్ర రావు,శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కో – కన్వీనర్ మల్లాపురం మణిభూషణ్ ,హఫీజ్ పెట్ డివిజన్ బిజెపి ప్రభారీ స్వామి గౌడ్,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు వినయ,మాజీ కౌన్సిలర్ రమణయ్య,బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్, బీజేపీ మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆళ్ల వరప్రసాద్,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,బీజేపీ డివిజన్ నాయకులు పాలం శ్రీనివాస్, అశోక్.జి, కృష్ణంరాజు,మనోజ్ యాదవ్, నవీన్ కుమార్, మహేష్ గౌడ్,సంజు గౌడ్, %జి%కన్న యాదవ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు,శక్తికేంద్రం ఇంచార్జ్ లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**ముడిమ్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**







**చేవెళ్ల జూన్ 01(ప్రజా జ్యోతి) :** పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల సొంతింటి కల సహకారం అవుతుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఇల్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇల్ల నిర్మాణం 60 గజాలలోపు నిర్మించుకోవాలని దశల వారిగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, అలాగే రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అలాగే గ్రామంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పాండు యాదవ్, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, వెంకటేశం గుప్తా, లావణ్య శంకర్, జహంగీర్, పడాల ప్రభాకర్, రామచంద్రయ్య గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నరేందర్, పడాల జనార్ధన్, శ్రీనివాస్ రెడ్డి, వినోద్, సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**– చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**మొయినాబాద్, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** పేదోడి సొంతింటి కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని మేడిపల్లి, వీరన్నపేట, హిమాయత్ నగర్, అమ్డాపూర్ గ్రామాల్లో నిర్మించబోయే ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, మంజూరు పత్రాల పంపణీ కార్యక్రమంలో వారు పాల్గోని మాట్లాడుతూ ఎవరూ చెప్పినా తమ అభిప్రాయాలను కాకుండా నిజమైన నిరుపేద అరులను గుర్తించి ఇళ్లు మంజూరు చేయడమే లక్ష్యమన్నారు. ఎవరైనా అరులు లబ్దిదారుల జాబితాలో లేకున్నా వారిని గుర్తించి వెంటనే ఇళ్లు మంజూరు చేయించడం జరుగుతుందని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పేదోడి సొంతింటి కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అయితే ఇళ్లు నిర్మించుకునే వారికే నిధులు విడుదల చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అన్ని రకాలుగా ప్రభుత్వం నిధులు ఇళ్ల నిర్మాణం కోసం త్వరగతిని విడుదల చేస్తోందని కూడా చెప్పారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చకా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, మేనేజర్ జమీల్, పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కాలే శ్రీకాంత్, పీఏసీఏస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎల్గపల్లి శ్రీనివాస్ యాదవ్, శాంతి యువజన సంఘం అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్, పురపాలక సంఘం అధికారులు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేష్, సంధ్య, తదితరులు పాల్గోన్నారు. అయితే ఉదయం జరగాల్సిన కార్యక్రమం మధ్యాహ్నాం తరువాత జరిగింది. అప్పటి వరకు లబ్దిదారులు, అధికారులు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

## ఘనంగా గౌతమ బుద్దుడి విగ్రహావిష్కరణ



రాయికోడ్ జూన్ 1 (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామంలో బౌద్ధ బిక్షులు భిక్షు సంఘ పాల్ బంతే గారిచే గౌతమ బుద్ధుడు విగ్రహావిష్కరణ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..గౌతమ బుద్ధుడు ప్రబోధించినటువంటి ఐదు పంచ సూత్రాలను మానవ జీవితంలో తప్పనిసరిగా పాటించాలన్నారు. మనుషులు అబద్దాలు ఆడకూడదు, నేరాలకు పాల్పడకూడదు,వ్యభిచారం చేయకూడదు, మద్యపానాన్ని సేవించకూడదు, ఇతరుల పట్ల దయాగుణం కలిగి ఉండాలని అన్నారు. మనుషులలో పై లక్షణాలు ఆలంబించకపోవడం వలన సమాజంలో అత్యాచారాలు, మానభంగాలు,దొంగతనాలు, దోపిడీలు,మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క మనిషిలో మార్పు రావాలి అన్నారు. బుద్ధుడు స్థాపించిన బౌద్ధమతం ప్రపంచంలో ఎన్నో దేశాల్లో విస్తరించిది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ సర్పంచ్ రవీందర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఇమ్మయ్య, బౌద్ధ బిక్షు అనిల్, మాజీ ఎంపిటిసి పందరి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ గౌని పెంటయ్య, సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల నాయకుడు బాబురావు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాజు, మచ్చేందర్,తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజా వాణి రద్దు

జగిత్యాల, జూన్ 01,ప్రజాజ్యోతి
జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు 2025 జూన్ 02 నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ %దీ%. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు తెలంగాణ ఆవిర్భావ అవతరణ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా నిర్వహించుటకు ప్రభుత్వ ఆదేశంలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 1, ప్రజా జ్యోతి:

ప్రతియేటా గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే పోచమ్మ పండుగ వనభోజనాలను సంఘ సభ్యులు ఘనంగా



నిర్వహించారు. ఉదయం వేకువజామున సభ్యులందరు డప్పు చప్పులతో పోచమ్మ తల్లి వద్దకు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనం సమర్పించి గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని పాడిపంటలు మంచిగా పండి సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులందరు పిల్లపాపలు కుటుంబసభ్యులు అందరూ ఒక దగ్గరకు చేరి పూజలు చేసి సామూహిక భోజనాలు చేసి ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులందరు కుటుంబాలతో సహా పాల్గొన్నారు.

# సిరి హాస్పిటల్ వారి ఉచిత హెల్త్ క్యాంప్

మెట్ పల్లి ప్రతినిధి,జూన్ 1,ప్రజా జ్యోతి:

మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని పంచాయతీ దగ్గర సిరి పిల్లల హాస్పిటల్ మెట్పల్లి వారి అధ్వర్యంలో ఉచిత పిల్లల హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగినది.



హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రిలో పని చేసిన అపార అనుభవం కలిగిన డాక్టర్ చిలుక చైతన్య గారిచే ఉచితంగా 107 మంది పిల్లల కు ఉచితంగా చూడడం జరిగింది.
ఈ క్యాంపులో అప్పుడే పుట్టిన పాప నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలకు చూడడం అలాగే అవసరమైన పిల్లలకు మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది, జగ్గాసాగర్ పరిసర గ్రామ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సకాలంలో సద్వినియోగం చేసుకుని డాక్టర్ కు జగ్గాసాగర్ గ్రామ ప్రజలు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇలెందుల శ్రీనివాస్, ఏనుగ%శీ%టీ లక్షణ్, మాజీ సర్పంచ్ పుల్ల జగన్, మాజీ ఎంపీటీసీ బోగా గంగాధర్,ఇలెందుల రాజు, గడ్డం శివరెడ్డి, మార్గం బ్రహ్మానందం, గూడూరు తిరుపతి, అన్నారం రమేష్, కొముల రాజపాల్ రెడ్డి, సత్యనారాయణ, శంకర్ రెడ్డి శంకర్, ముదం నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలు చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల్ టౌన్,జూన్ 1, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ పావని కంటి ఆసుపత్రిలో ఆపి రోటరీ క్లబ్ జగిత్యల ఆధ్వర్యంలో




జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 19 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కంటి అద్దాలు మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్ నాయకులు బిట్ల నరసయ్య కూతురు రాజేష్ పరశురాం గౌడ్ యం ఏ ఆరిఫ్ ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల్ టౌన్,జూన్ 1, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ 29వ వార్డులో ఈద్గా వద్ద 15 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి, దగ్గమ్మ ఆలయం దగ్గర 21 లక్షలతో ఆదివారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని గతంలో కన్నా రెట్టింపు నిధులతో అభివృద్ధి చేశాం.ప్రణాళిక ప్రకారం చట్ట బద్ధ అనుమతులతో నిర్మాణాలు చేపట్టాలి మౌలిక సదుపాయాలు కల్పన ద్వారానే పట్టణం అభివృద్ధి.జిల్లా గా ఏర్పడ్డ తర్వాత పట్టణం నలువైపులా విస్తరించడం జరిగింది.చుట్టూ పక్కల గ్రామాల శివారు ప్రాంతాలు పట్టణంలో కలపడం జరిగింది పట్టణ పరిశుభ్రత అభివృద్ధి విషయం లో రాజీ పడే ప్రసక్తే లేదు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డీఈ వరుణ్ ఏఈ శరన్ మాజీ కౌన్సిలర్ పంబల రాము బాలె శంకర్ దుమాల రాజ్ కుమార్ రాజాక్ ముకీద్ పెద్దన్న నరసవ్వ లచ్చక్క గిరి మాజీ కౌన్సిలర్లు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్య దేవాలయం లో పల్లకిసేవ

జగిత్యాల, జూన్ 01, ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి సమీపంలో కొలువైన శ్రీ సూర్య దేవాలయం లో జేష్ఠ మాసం ఆదివారం షష్టి సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు ఆదివారం %-% సూర్య భగవానుని ప్రీతిక దినం ఆదివారం హిందూసాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యునికి) అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం



వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారుయింతంటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజలు అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు యిట్టి కార్యక్రమములో పాల్గొన్న వారు. ఫౌండర్ ,చైర్మన్ డాక్టర్ వద్ద గట్ట రాజన్న, ఆర్గనైజ %శీ%గ్ సెక్రటరీ- వొద్నాల శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి- వడ్లగట్ల శంకర్, ధర్మకర్త- భారతాల రాజ సాగర్, శివరామ కృష్ణ భజన మండలి వ్యవస్థాపకులు-ఏ పిరాజయ్య, మల్లారెడ్డి, పూరెల్లి రాజన్న, శ్రవణ్, ప్రవీణ్,సత్యనారాయణ,అర్చకులు చిలక ముక్కు నాగరాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# సంచార ముస్లిం విద్యార్థులకు ప్రవేశపరీక్షలు, నిబంధనలు సడలించాలి: ఎండి షబ్బీర్

- స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పిల్లలను వసతి గృహల్లో చేర్పించాలి
- బాల కార్మికులు పెరుగుతున్న చర్యలు శూన్యం
- అక్షరాస్యత తగ్గితే అధికారులపైన చర్యలు తీసుకోవాలి

మెట్ పల్లి ప్రతి నిధి, జూన్ 1, ప్రజా జ్యోతి:

తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేసవి సెలవుల తరవాత మళ్లీ పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ఎప్పటిలాగే మొద్దు నిద్ర విడడం లేదని అన్నారు, అక్షరాస్యత శాతం పెరగాలంటే ప్రకటనలు ప్రసంగాలు వృధా ఖర్చులు చేస్తే ప్రయోజనం ఉండదు, ప్రత్యేకంగా సంచార ముస్లిం జనాభా ఉన్న ప్రాంతాల్లో విద్య వసతులు లేని కారణంగా ఎందరో విద్యకు దూరం అవుతున్నారు కాబట్టి



అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పిల్లలను మైనారిటీ హాస్టల్స్ లో గురుకులాల్లో చేర్పించాలని అన్నారు. సంచార ముస్లిం లకున్న మేధావులు, నాయకులు, బాధ్యత గల సంస్థలు, విద్య సంస్థలు అవకాశాలు కల్పించాలి రాయితీలు ప్రోత్సాహకాలు ఎలాంటి ప్రవేశ పరీక్షలు, నిబంధనలు సడలించి జాయిన్ చేసుకోవాలి, సమాజంలో ఉ అందించాలి అప్పుడే 100 శాతం అక్షరాస్యత సాధించడం జరుగుతుంది, అధికారులు మొద్దు నిద్ర లేచి విద్య వసతులు లేని సంచార ముస్లిం తెగల నివాస ప్రాంతాలు పర్యటించి కౌన్సిలింగ్ చేసి వసతి గృహాల్లో చేర్పించాలని అన్నారు బాల కార్మికులు ఉంటే రేషన్ కార్డులు, గ్యాస్, విద్యుత్,నీటి కనెక్షన్లు నిలిపివేసేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా కఠిన చర్యలు తీసుకున్నప్పుడే వంద శాతం అక్షరాస్యత సాధించడం ద్వారా రాష్ట్రం దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు వెళ్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం స్థాపకులు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్, రాష్ట్ర కోశాధికారి ఎండి షాదుల్లా, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, ఉపాధ్యక్షులు సోహైల్, పాషా భాయ్, హుస్సేన్ భాయ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం, జాయింట్ సెక్రటరీ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# రోళ్ళ వాగు ప్రాజెక్ట్ సందర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

వెల్గటూర్ రూరల్, జూన్ 1,(ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతోనే రోళ్ల వాగు ప్రాజెక్టుకు మోక్షం వచ్చినట్టు కనిపిస్తుంది



వాస్తవంగా రోళ్ల వాగు ఒకనాడు ఇది రాజుల చెరువు రాజుల చేరువుగా ఉన్నటువంటి ఈ బీర్పూర్ నరసింహుల పల్లె సంబంధించినటువంటి యొక్క చెరువును శ్రీరాం సాగర్ ప్రాజెక్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుగా చేపట్టబడే విధంగా ధర్మపురి మండలం చివరి వరకు చిత్రవేని గూడెం గాని చర్లపల్లి కండ్లపల్లి రంగసాగర్ తుంగూరు కొల్వాయి చివరి గ్రామాల వరకు నీరు అందించ చేయబడే విధంగా ఈ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రూపొందించబడినది.రోళ్లవాగు అప్పుడు .25 టీఎంసీ తో రూపొందించినారు నింపుకోని మనం సాగు చేసుకోవడం జరుగుతుందే గత ప్రభుత్వం ఈ .25 టీఎంసీ ఉన్న నీటి నిలువను 1 టీఎంసీగా దాన్ని పెంచే విధంగా ఈ రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునీకరణ కార్యక్రమాన్ని ఆనాడు 60 కోట్లతోని తెరపైకి తేవడం జరిగింది.ఏ రోళ్లవాగు ప్రాజెక్ట్ ఆధునికరణ తెరమీదకు రావడం జరిగిందో ఈ బీర్పూర్ మండల వాస్తవ్యులు ధర్మపురి ప్రాంతం వారికి ఒక విధంగా కష్టాలు మొదలు అయినాయని చెప్పక తప్పదు అంతకుముందు .25 టీఎంసీ ఎప్పుడూ కూడా ఇబ్బంది లేకుండా వాస్తవంగా మనకు సీజన్ లో నీటి విడుదల ఆన్ %్% ఆఫ్ సిస్టమ్ కాబట్టి మనకు .25 టీఎంసీ స్టోరేజ్ నిలువలను విడుదల వారిగా నీరు ఎప్పటికప్పుడు కొంత సమస్య అయినా కూడా పంటలు తడి ఆరిపోకుండా నీటి సౌకర్యం పొందడం జరుగుతుంది.ఏదో మంచి జరుగుతుందని ఆశించినం కానీ ఆ మంచి జరగటం చేయటం లోపల ఆనాటి ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గతంలో ఒకసారి బండ్ బ్రీచ్ అయిపోతే కింద వందలాది ఎకరాలు ఇసుక మెటల్ వేశాయి ఇసుక మెటల్ వేసి మన పంటను నష్టపోవడంతో పాటుగా భూములు అన్ని కూడా ఇసుక తోడెయడం కూడా పెద్ద సమస్య అయింది.అప్పటి ప్రభుత్వం ఏ విధమైన నష్టపరిహారం చెల్లించకపోవడం మత్స్య సంపద కూడా కోల్పోయాం మత్స్య కార్మికులు గంగపుత్రులు ఈ నాలుగు గ్రామాలలో ఎక్కువగా ఉంటారు కోట్ల విలువగల మత్స్య సంపదను కోల్పోయారు ఏ విధమైన సహాయం అందకపోవడం.ఒక పరిస్థితిలో రెండవ పంటకు నీటి విడుదల చేసే పరిస్థితి కూడా లేకుండే ఆరోజు బీర్పూర్ ప్రాంతం దిగువ గ్రామాల వారు అందరూ కూడా ఉద్యమించి మధ్యాహ్నం 11 గంటలకు ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటల వరకు నిరాహార దీక్ష చేస్తే ఈశ అందరూ వచ్చి నీటి విడుదలకు హామీ ఇచ్చి పంటలు కాపాడం జరిగింది.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన గంగపుత్రులు

జగిత్యాల టౌన్, జూన్ 1,(ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ ఉప్పరిపేట పెద్ద చెరువు వద్ద శ్రీ గంగా మాత దేవాలయంలో గంగమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి గంగమ్మ తల్లి



బోనాల జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన జగిత్యాల వాణి నగర్,బీట్ బజార్, బోయవాడ, పురానిపేట్ గంగపుత్ర సంఘం సభ్యులు.

# ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల

జమ్మికుంట, జూన్1( ప్రజాజ్యోతి ):
పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పేదలకు పంచుతుంటే వారి నుండి అనూహ్య స్పందన వస్తుందని,పేదవారి సొంతింటి కల గతంలో కాంగ్రెస్ పార్టీతో సాధ్యమైందని మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరుస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం జమ్మికుంట పట్టణ పరిధిలోని 24,19,1,2 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల పట్టా పంపిణీ కార్యక్రమం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.లబ్ధిదారులకు పట్టాలు ఇస్తున్న క్రమంలో వారు కొంత భావోద్వేగానికి లోనయ్యారు.పదేళ్ళ పాలించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు మాత్రమే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని,మళ్ళీ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ



కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని,చేసేదే చెప్తుందని సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకునే నాయకులు నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విడతల వారిగా అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలు అందజేస్తామని,రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్,సన్న బియ్యం,ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటి సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల,సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ సేవ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక.

సుల్తానాబాద్ జూన్ 1 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ సేవ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం నియమించారు గౌరవ అధ్యక్షులుగా తిప్పారపు దయాకర్ అధ్యక్షులు ఆసంపల్లి కనకయ్య ఉపాధ్యక్షులు క్యాదాసి కంకరయ్య కలువల లక్ష్మణ్ న్యాతరి రాజేందర్ రుద్రారపు రాజయ్య ప్రధాన కార్యదర్శి భుషాక సుమన్ కార్యవర్గ సభ్యులు కలువల నరసయ్య బట్టు సాయి రుద్రారపు హరీష్ కళ్ళెపల్లి ఆకాష్ ఎన్నుకోబడ్డారు ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు తిప్పారపు దయాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని. అంబేద్కర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు అలాగే కమిటీకి నియమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె శ్రీనివాస్ న్యాతరి మహేందర్ చిలుక రాజేశం క్యాదాసి పోచయ్య అంబేద్కర్ నగర్ పెద్దలు యువకులు పలువురు పాల్గొన్నారు



# దుర్గమ్మ ఆలయానికి నిధుల మంజూరుకు వినతి

చొప్పదండి ,జూన్1(ప్రజా జ్యోతి):
చొప్పదండిలోని దుర్గా మాత ఆలయానికి, సమ్మక్క సారలమ్మ గద్దెలకు తగిన నిధులు కేటాయించాలని ఆలయ నిర్వహణ కమిటీ ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సమర్పించిన వినతి పత్రంలో కోరింది. శివ కేశవ ఆలయం ఆనుకొని ఐదు ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క సారలమ్మ, దుర్గమ్మ గుడి నిర్మించుకున్నామని తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా జరుపుకుంటున్నామని వివరించారు. అయితే గద్దెల వద్దకు వెళ్ళు దారిలో వర్షాకాలం బురద ఉండడంతో అక్కడికి ప్రజలు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. దీంతోపాటు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో గుడికి గద్దెలకు రక్షణ కరువైందన్నారు. చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాలని, సీసీ రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ



నిర్వాహకుడు చీకట్ల లచ్చయ్య, పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండే రాజయ్య, పలు కుల సంఘాల నాయకులు వడ్లూరి సుధాకర్, నలమాచు రామకృష్ణ, సిరిపురం గంగయ్య, దండే రవీందర్, క్యాతం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతే కానీ పట్టించుకోని సెస్ అధికారులు

## లూస్ వైర్లతో రైతులకు తప్పని తిప్పలు

కోనరావుపేట:జూన్1(ప్రజా జ్యోతి)
మండలంలోని కొలనూరు గ్రామంలో సుద్దాల నరేష్ కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో గత రెండు సంవత్సరాలుగా విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయని సెస్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని రైతు వాపోయాడు గత సంవత్సరం క్రితం ఇదే రైతుకు హార్వెస్టర్ వరి ధాన్యం కోసే సమయంలో విద్యుత్ షాక్ గురికావడం జరిగిందని తెలిపారు ఇప్పటికైనా సెస్ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా విద్యుత్ పోల్ వేసి లూజ్ వైర్లను సరిచేయాలని తెలిపారు



# ఆ అధికారి అందరికీ ఆదర్శం

ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం



- పంచాయతీ సెక్రటరీ నుండి ఎంపీడీవో వరకు
- విధి నిర్వహణ పట్ల నిక్కచ్చిగా
- నిత్యం ప్రజలతో మమేకం
- అందరి సమన్వయంతో ముందుకు
- ప్రతి పనిలో తనదైన ముద్ర
- అందర్నీ కలుపుకొని పోయే అందరివాడు
- అతడే బోథ్ ఎంపీడీవో ఎల్ రమేష్

**బోథ్, జూన్ 1 (ప్రజా జ్యోతి) :** సామాన్య మధ్య తరగతి వ్యవసాయక కుటుంబం నిర్మల్ జిల్లా ముధోల్ మండల్ వెంకటాపూర్ గ్రామం తల్లి సాయవ్వ తండ్రి నారాయణ వీరికి ఇద్దరు సంతానం అందులో పెద్దవాడే రమేష్ తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ కష్టపడి తన కొడుకులను ప్రయోజకులను చేయాలని తపనతో ఎంత కష్టమైనా గొప్ప చదువులు చదివించారు. తన తల్లిదండ్రుల కనుగుణంగా చిన్నప్పటినుంచి వారు పడుతున్న కష్టాన్ని చూసి గొప్ప కలలు కంటూ సమాజానికి సేవ చేయాలనీ గొప్ప సంకల్పంతో చిన్నప్పటినుండే కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుతూ అనుకున్నది సాధించారు. తన తల్లిదండ్రుల కలల సాకారాన్ని నిజం చేస్తూ వారి ఆనందాన్ని మరింతగా రెట్టింపు చేశారు. నేడు ఉన్నతాధికారిగా ప్రజలకు చేరువై సేవ చేస్తున్న ఎంపీడీవో రమేష్ పై ప్రత్యేక కథనం.

**విద్యాభ్యాసం :** ప్రాథమిక విద్యను తాను పుట్టిన గ్రామమైన వెంకటాపురంలో అభ్యసించారు. అనంతరం కళాశాల చదువును గురుకుల పాఠశాల ముధోల్ డిగ్రీని నిజాం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ హైదరాబాదులో పూర్తి చేశారు. చిన్నప్పటి నుంచి చదువులో చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. తన విద్యాభ్యాసం అంత కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే పూర్తి చేశారు.



**ముచ్చటగా మూడు కొలువులు :** 2017లో మూడు కొలువులను సాధించి ఔరా అనిపించి అబ్బురపరిచారు. ప్రతి భకు ఎప్పుడూ పట్టమే అని నిరూపించారు.



మొట్టమొదటగా నాడు పంచా యతీ కార్యదర్శిగా విధులలో చేరి కొంతకాలం వరకూ ఇచ్చోడమండలంలోని నేరేడుగొండ జిలో పనిచేశారు. అక్కడ తనదైన ముద్రను వేశారు.

**నేడు ఎంపీడీవోగా :** కార్యదర్శిగా అనంతరం ఉన్నత ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో గ్రూప్ వన్ రాసి అందులో సేవకు ప్రతిరూపమైన ఎంపీడీవోగా సెలెక్ట్ అయ్యారు. మొట్టమొదట మామడ కుబీర్ మండలాలలో పనిచేశారు. పని చేసిన ప్రతి చోట తన మార్కును ప్రతి పనిలో తనదైన మార్కును వేస్తూ ముందుకు సాగుతున్నారు. కలలు అందరూ కనవచ్చు కొందరే వాటిని నిజం చేసుకుంటారు. అందులో రమేష్ ఒకరు.

**ప్రతి కార్యక్రమంలో ఆయన పాత్ర :** ప్రభుత్వపరంగా అది ఏ కార్య క్రమమైనా విజయవంతంగా నిర్వహించి పూర్తి చేయుటలో సిద్ధహస్తుడు. ఉన్నతాధికారుల సూచనలు తూచా తప్పకుండా పాటిస్తూ పాలనను ప్రజలకు చేరువ చేయుటలో విజయవంతమైన అధికారిగా ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. నిత్యం ప్రజలు తన వద్దకు వచ్చే వారిని మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారి కష్ట సుఖాలను ఓర్పుతో ఓపికగా వింటూ తనదైన విధానంలో పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు.

**సమయ పాలనకు పెద్దపీట :** తన విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో పనిచేస్తూ ఖచ్చితమైన సమయాన్ని పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వపరంగా ప్రజలకు ఊతమిచ్చే అనేక కార్యక్రమాలను విజయవంతంగా చేస్తున్నారు. ఉపాధి హామీ నీటి ఎద్దడి ప్రజా పాలన సర్వేలు అన్ని శాఖల సమన్వయంతో కిందిస్థాయి సిబ్బందిని సమయత్వం చేస్తూ ముందుకు సాగేలా చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి బోథ్ మండల చివరి ఎంపీడీవో గా ఉన్నారు.

**ఎంపీడీవో ఎల్ రమేష్ :** ఆయన ప్రజా జ్యోతితో తన అనుభవాలను పంచుకుంటూ తన కుటుంబ నేపథ్యం తన చిన్ననాటి స్మృతులు అధికారిగా తన అనుభవాలను పంచుకున్నారు. అంతేకాకుండా యువతకు సందేశాన్నిస్తూ తమను కనిపించిన తల్లిదండ్రుల కష్టాలను అర్థం చేసుకొని ముందుకు సాగాలని ఉత్తమైన పౌరులుగా లక్షణాలను అలవర్చుకొని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని, ముఖ్యంగా యువత మత్తు లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తనకు ప్రకృతి అంటే చాలా ఇష్టమని ప్రతి ఒక్కరూ పచ్చదనంపై దృష్టి సారించాలని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. కష్టపడితే విజయం మన సొంతమవుతుందని దానికి పట్టుదల శ్రమ ఆత్మవిశ్వాసం అంకితభావం అలవర్చుకొని ముందుకు సాగితే సాధించలేనిది ఏదీ లేదని పేర్కొన్నారు. తాను దిగువ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చానని పేద బడుగు మధ్యతరగతి కష్టాలను అర్థం చేసుకుంటూ తన వద్దకు వచ్చిన వారికి ఆదరిస్తూ అర్జీలను స్వీకరిస్తూ సమస్యలను సాల్వ్ చేయడానికి తనవంతుగా ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు.



## సేద తీరుతున్న వానరం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్1, (ప్రజాజ్యోతి) :** ఓ పక్క వాన మరో పక్క ఎండ వేడిమితో వాతావరణం ఉక్కిరి బిక్కిరి చేస్తున్న వేళ ఏ జీవి కైన కాస్త సేద తీరుతేనే కాసింత ఉపశమనం. నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాస్త్రినగర్ కాలనీలో ఓ ఇంటి లోని మామిడి చెట్టు నీడలో వానరం హాయిగా విశ్రాంతి తీసుకుంటున్న దృశ్యం కేమరాకు చిక్కింది. వాటిని పంపడానికి ఎంత ప్రయత్నం చేసినా మగత నిద్రలో వున్న వానరం తనను కాదనట్టు అసలు పట్టించుకోకుండా తనివితీర విశ్రాంతి తరువాతే అక్కడి నుండి జారుకుంది .



## దోస్త్ మేరా దోస్త్... గెట్ టుగెదర్

**- 26 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు**



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 1 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో పదవ తరగతి పూర్తి చేసుకుని 26 సంవత్సరాలు గడిచిన తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక దగ్గర కలుసుకోవడం ఆనందంగా ఉందని బజార్ హత్నూర్ ఉన్నత పాఠశాలలో చదివిన 1998ః 1999 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక తిరుమల ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు చట్ల గజ్జరం. టి నారాయణ. రాజేశ్వర్. రమేష్. మురళి. అనే ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తరగతి గదిలో జరిగిన స్మృతులను గుర్తు చేసుకొని ఉద్విగ్నతకు లోనయ్యారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులు మంచి కోసమే పనిచేస్తారని ఒకప్పటి విద్యార్థులకు నేటి విద్యార్థులకు ఉన్న వ్యత్యాసాన్ని ఉపాధ్యాయులు తెలియజేశారు. టెక్నాలజీ వ్యవస్థ పెరగడంతో కొంతమంది విద్యార్థులు చెడు వైపు ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేకల వెంకన్న. పర్సా భోజన్న. కృష్ణ. రమేష్. అమర్. నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా, ఈరోజు కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి రద్దు

కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్1, (ప్రజా జ్యోతి) :** ఈరోజు జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.


# నాణ్యత లేని నిర్మాణం అని అంటున్న యువకులు



**జవహర్ నగర్ పాఠశాలలో నాణ్యత లేని ప్రహరీ గోడ నిర్మాణంపై పిర్యాదు చేస్తున్న కాలనీ వాసులు**









**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి జూన్ 1 :** బజారత్నూర్ కేంద్రంలో జవహర్నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం గతంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా రూపాయలు 5 లక్షలు నిదులు మంజూరు అయ్యాయి. అయితే ఈ పనులు ఇటీవల ప్రారంభం చేసి పనులను చేపట్టారు. కానీ ఈ పనులలో నాణ్యతలేదని జవహర్ నగర్ కాలనీ వాసులు బి. నర్సయ్య, బాలే కార్తీక్, సర్కిల్ నరేష్,డోస్గరేరోహిదాస్, దర్శన్కర్ కైలాస్ తదితర యువకులు, నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. కాంపౌండ్ నిర్మాణంలో వాడాల్సిన ఇసుకను పెండల వాడ నుంచి తెప్పిస్తామనిచెప్పి న సంబందిత కాంట్రాక్టర్ ఒక ట్రాక్టర్ మాత్రమే తెప్పించి మిగితా ఇసుకను లోకల్ కడెం, బండ్రేవ్ వాగులలోంచి తెప్పించి వాడుతున్నారని తెలిపారు. ఇందులో మట్టి కల్సి ఉంటుంది కనుక ప్రహరీ ఎక్కువ రోజులు ఉండదని అన్నారు. ఇనుము సైతం 12 ఎం ఎం వాడాల్సింది దానికి బదులు 10 ఎం ఎం వాడినట్లు ఆరోపించారు. అదేవిధంగా వాటర్ క్యూరింగ్ సరిగా చేయకపోవడంతో నాణ్యత లేకుండా పోతుంది.అని అన్నారు. ఈ విషయం సంబందించిన ఇంజినీర్ చంద్ర శేఖర్ ను ఒక ప్రముఖ దిన పత్రిక విలేకరి వివరాలు ఫోన్ ద్వారా కోరగాకాలనీ వాసులు వెళ్లి ఆ పనులు ఆపించాలని అన్నారు. అయితే ఇంజనీర్ దృష్టికి వెళ్లగా తానే ఆ పనులు ఆపించాలి. కానీ ఇక్కడ కాలనీ వాసులు ఆపించాలి అనటం సరికాదు. ఇందులో అతని పాత్ర కూడా ఉన్నట్లు చెప్పకుండానే స్పష్టంగా తెలుస్తోంది. అతని విధి నిర్వాహణ కూడా నిర్లక్ష్యం, బాధ్యత రహిత్యాన్ని స్పష్టపరు స్తున్నట్లుగా అనిపించడం గమనార్హం.

# జొన్న రైతులకు అందని పైకం... కొనుగోలు చేసి నెల రోజులు గడుస్తున్న!

**- జొన్న పంట డబ్బులు రాక రైతుల ఇబ్బందులు - జొన్న పంట డబ్బులు వెంటనే చెల్లించాలి.. బిఆర్ఎస్ నాయకులు**



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 1 :** బజార్ హత్నూర్ మండలం లోని రైతులు మార్క్ ఫేడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన జొన్న పంట డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాకపోవడం తో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని బీ ఆర్ స్ పార్టీ మండల కన్వీనర్ రాజారాం, మాజీ రాష్ట్ర నెడ్ క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమయ్య లు అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ. రైతుల నుంచి కొనుగోలు చేసిన జొన్నలకు సంబంధించి డబ్బులు రైతుల ఖాతాల్లో ఇంకా జమ కాలేదు సుమారు నెల గడిచిపోతున్న తమ ఖాతాలో డబ్బులు జమ చేయకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు నెల క్రితం ప్రభుత్వం కొనుగోలు చేసిన జొన్నల డబ్బులు ఇప్పటిదాకా జమ కాకపోగా భారీ మొత్తంలో కొనుగోలు జరిగిన జొన్నల విషయంలోనూ ప్రభుత్వం నుంచి డబ్బులు చెల్లింపులు జరగకపోవడంతో రైతులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు నేడు రేపు అంటూ అధికారులు చెబుతున్నప్పటికీ తాజాగా జరుగుతున్న పరిణామాలను బట్టి డబ్బులు జమ అయ్యే పరిస్థితిలో లేవని త్వరలోనే రైతులు సంఘటితమై ఆందోళనకు దిగుతామని చర్చలు జరుగుతున్నాయి బజారత్నూర్ మండల ఆయా గ్రామాల రైతుల నుంచి జొన్నలు కొనుగోలు చేశారు గతంలో ఎప్పుడూ లేనివిధంగా క్వింటాలుకు 3370 రూపాయల ధర వెచ్చించి ప్రభుత్వం కొనుగోలు చేసింది. పెద్ద మొత్తంలో జొన్న పంట సాగు చేసిన రైతులు మద్దతు ధర దండిగా ఉండడంతో రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకున్నారు. అయితే చెల్లింపుల విషయంలో తాత్సారం జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు జాప్యానికి కారణాలు అధికారుల వద్ద లేకపోగా తాము ఏమీ చేయలేమని ప్రభుత్వం నుంచి నేరుగా ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అధికారులు సెలవిస్తున్నారు. అయినా ఇప్పటి వరకు జొన్న పంట డబ్బులు ఖాతాల్లో జామ కాక పోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికే ఖరీఫ్ సీజన్ మొదలవ్వడం తో పండించిన పంట డబ్బులతో అయినా గింజలు, మందులు కొనుకుందాం అంటే జొన్న పంట డబ్బులు పడలేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఒక పక్క కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు డబ్బులువేయక రైతుల కు ఎగనామం పెడుతూ ఉంటే కనీసం అమ్ముకున్న పంటకు డబ్బులైన సరైన సమయం లో రైతుల ఖాతాలో జామ చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండేవీ కావని వారు వాపోతున్నారు. జొన్నలు కొనుగోలు చేసిన వారం రోజుల వ్యవధిలోనే డబ్బులు జమ చేస్తామని చెప్పిన కొనుగోలు కేంద్రాలు నిర్వహకులు అధికారులు తాజాగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విషయంలో చర్యలు తీసుకోకపోవడం రైతుల ఆందోళనకు కారణం అవుతున్నది. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులు మళ్ళ( షౌకారి వ్యాపారుల)వద్ద బాకీలు చేసి గింజలు కొనుకునే పరిస్థితి తెచ్చింది అని అన్నారు. కావున ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు చొరవ తీసుకోని జొన్న పంట డబ్బులు జామ అయ్యే విధంగా చూడాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు అందె ప్రకాష్, జనార్దన్,జ్ఞానేశ్వర్, నగేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నకిలీ విత్తనాలపై పో లీసుల ప్రత్యేక ఆపరేషన్స్

- వారం రోజుల వ్యవధిలో మూ డు కేసుల నమోదు, ఐదుగురి అరెస్ట్
- ఇప్పటివరకు 78 నకిలీ విత్తన ప్యాకెట్లు, 10 కిలోల లూజ్ వి త్తనాలు స్వాధీనం
- నకిలీ విత్తనాలు, ఎరువుల పై ఉక్కు పాదం
- నకిలీ విత్తనాల రవాణా, విక్ర యాలపై ప్రత్యేక నిఘా
- ప్రజలు నకిలీ విత్తనాలపై పూర్తి అవగాహనను కలిగి ఉండాలి
- రైతులు నకిలీ విత్తనాలను, లూజ్ విత్తనాలను కొనుగోలు చేయవద్దు
- విత్తన ప్యాకెట్లపై సరైన లేబు ల్, తయారీ డేట్, ఎక్స్పైరీ డేట్ ఉండేలా చూసుకోవాలి
- నకిలీ విత్తనాలపై ఎలాంటి స మాచారం ఉన్న 871265996 5 నెంబర్ కు సంప్రదించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 1, (ప్రజా జ్యోతి) :** జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా అరికట్టడం జరుగు తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఒక పత్రిక ప్రకటన వి డుదల చేస్తూ, జిల్లాలో సిసిఎ స్ బృందం ఆధ్వర్యంలో పోలీ సు టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, గతం వా రం రోజుల వ్యవధిలో మూడు కేసులను నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపా రు. నమోదైన మూడు కేసుల లో ఏడుగురి పై కేసు నమోదు చేసి, ఐదుగురిని అరెస్టు చేయ డం జరిగింది అని తెలిపారు. అమాయక ప్రజలను ఆదివాసి ప్రజలకు నకిలీ విత్తనాలను అందించి మోసం చేసే ఏ ఒక్క రిని జిల్లా పోలీస్ యంత్రాంగం విడిచి పెట్టదని తెలిపారు. వా రి పట్ల కఠినంగా వ్యవహరించ డం జరుగుతుందని తెలిపారు. నకిలీ విత్తనాల రవాణా, విక్ర యాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి నిఘా వ్యవస్థ ను అప్రమత్తం చేయడం జరి గిందని తెలిపారు. ప్రజలకు న కిలీ విత్తనాలపై పూర్తి అవగా హన కలిగి ఉండాలని, ప్రజలు రైతులు ముఖ్యంగా ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన దుకాణా లలో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగో లు చేసే ముందు విత్తన ప్యాకె ట్లపై సరైన లేబుల్, తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ ఉండేలా చూ సుకోవాలని, విత్తనాలను తీసుకున్న తర్వాత దుకాణ యజమాని వద్ద నుండి బిల్లు ను గ్రహించాలని సూచించారు. ప్రజలు నకిలీ విత్తనాలను, లూజ్ విత్తనాలను కొనకపోవ డం శ్రేయస్కరమని, అలాంటి వారి సమాచారాన్ని డయల్ హండ్రెడ్ లేదా 8712659965 నెంబర్ కి అందజేయాలని, అం ద జేసిన వారి వివరాలను గో ప్యంగా ఉంచ బడతాయని తె లియజేశారు. నమోదైన మూ డు కేసులలో ఇచ్చోడ మండ లంలో నలుగురిపై కేసు నమో దు కాగా, బేల మండలంలో ఇద్దరిపై కేసు నమోదవడం జరి గిందని, శనివారం తలమడు గు మండలంలో ఒకరిని అరె స్టు చేయడం జరిగిందని తెలి పారు. ఈ మూడు కేసులలో దాదాపు 78 నకిలీ విత్తన ప్యా కెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అదేవిధంగా బేల లో నమోదైన కేసులో 10 కిలో ల లూజ్ విత్తనాలను స్వాధీ నం చేసుకోవడం జరిగిందని తె లిపారు. ఈ పోలీసు సిసిఎస్ బృందాలు ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహిస్తూ నకిలీ విత్తనాల ను అరికట్టడం జరుగుతుందని తెలిపారు. గతంలో కేసులు న మోదైన వారి పై ప్రత్యేకంగా దృ ష్టి సారించి వారి కదలికలపై ని ఘా ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు.

## అపూర్వ కలయిక.. ఆనందాల వేదిక

- పూర్వ విద్యార్థులు అంతా ఒక్క చోట చేరి
- ఆనంద క్షణాలు పంచుకుంటూ ఆత్మీయ పలకరింపులు
- రెండు దశాబ్దాల తర్వాత ఒక్కచోట



**బోథ్, జూన్ 1 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక పరిచయ గార్డెన్ లో ఆదివారం 2003-04 ప్రగతి విద్యానికేతన్ లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఒకచోట సమ్మేళనమై తమ అనుభవాలను అనుభూతులను ఒకరికొకరు పలకరించుకుంటూ సరదాగా గడుపుతూ పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను సాధారంగా పూలు చల్లుతూ వేదికపైకి ఆహ్వానించారు. అనంతరం ఒక్కొక్కరు తమ అనుభవాలను చేస్తున్న వృత్తులను స్థిరపడిన విధానాన్ని స్నేహితులతో పంచుకున్నారు. ఎక్కడెక్కడో ఉన్న ఒకే వేదిక వద్ద అందరూ కలుసుకోవడం ఒకే చోట చేరి తమకు విద్య చెప్పిన గురువులతో ఈ వేదికను పంచుకోవడం తమ జీవితాలలో మర్చిపోలేని మధురానుభూతిగా మిగిలిపోతుందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంలోనే మిత్రులందరు పలు గీతాలను ఆలపిస్తూ నృత్యాలను చేస్తూ ఆనందంగా గడిపారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పోలీసులకు పథకాలు

- జిల్లాలో ఏడుగురికి సేవా పథ కాలు
- ఒకరికి ఉత్తమ సేవ పథకం, ఆరుగురికి సేవా పథకాలు
- పథకాలు అందుకోనున్న వారికి అభినందనలు తెలిపినజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 1, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీ సులకు కొత్తగా ప్రభుత్వం పథ కాలు ప్రకటించింది. జిల్లాలో ఏడుగురికి సేవా పథకాలు ల భించాయి. ఒకరి కి ఉత్తమ సేవా పథకం లభించగా ఆరుగురికి సేవా పథకాలు ప్రకటించింది. వీరికి తెలంగాణ రాష్ట్ర అవత రణ దినోత్సవం సందర్భంగాఈ పథకాలను వారికి అందించ నున్నారు. ఉత్తమ సేవా పథకా లు అందుకోనున్న వారికి జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ అభినందనలు తెలిపారు. ఉత్తమ సేవా పథకం అందుకో నున్న వారిలో కె నర్సయ్య, సబ్ ఇన్స్ పెక్టర్, పి సి ఆర్ ఆదిలాబాద్ కాగా సేవా పథకం అందుకో నున్న వారిలో కే విష్ణు ప్రకాష్, సబ్ ఇన్స్పెక్టర్, టూటౌన్ పోలీ స్ స్టేషన్ ఆదిలాబాద్, బి రవీం దర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గు డిహత్నూర్ పోలీస్ స్టేషన్,ఎ నాగేశ్వర్, కానిస్టేబుల్, గాది గూడ పోలీస్ స్టేషన్, కె కిషన్, ఏఆర్ కానిస్టేబుల్ అదిలాబా ద్, ఏ రాము, ఏఆర్ కానిస్టేబు ల్, అదిలాబాద్, సిహెచ్ గోపా ల్, కానిస్టేబుల్, గాదిగూడ పో లీస్ స్టేషన్ లు ఉన్నారు. వీరంతా నేడు (సోమవారం) జరుగ నున్న తెలంగాణ రాష్ట్ర అవత రణ దినోత్సవం సందర్భంగాఈ పథకాలు అందు కోనున్నారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి మండలం జూన్ 1 (ప్రజా జ్యోతి )
జూన్ 3 నుండి 20వ తేదీ వరకు కొత్త భూభారతి చట్టం ప్రకారం ప్రతి రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ్య నాయక్ తెలిపారు.ఈనెల 3న నాగాయపల్లి, గోపాలపురం, 4న కొండాపురం, శ్రీనివాసపురం, 5న వాసాలమర్రి, తిరుమలాపురం, 9న మాదాపురం, చిన్న లక్ష్మాపురం, 10న తుర్కపల్లి, మల్కాపూర్, 11న కోమటికుంట, వెంకటాపూర్, దత్తాయిపల్లి ,12న ఇబ్రహీంపురం, కోనాపురం, 13న వేల్పు పల్లి, ధర్మారం ,16న రూస్తాపురం, 17న గంధ మల్ల, 18న వీరారెడ్డి పల్లి, 19న ములకలపల్లి ,20 న పల్లె పహాడ్ గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి పరిష్కారం కానీ భూ సమస్యలు ఏమైనా ఉంటే ఈ సదస్సులో పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 22 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు

గరిడేపల్లి,జూన్ 01(ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం గడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల లో ఘనంగా నిర్వహించారు.22 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు,రాకేష్, ఉపేందర్,జి.విజయ్,రమాదేవి, ఉమ,ఇతర విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాదికి పాకిన జ్యోతి లీలలు

### కీలక సమాచారాన్ని రాబడుతున్న నిఘా సంస్థలు

యూట్యూట్ వీడియోల పేరిట.. సోషల్ మీడియాలో భారీ క్రేజ్ సంపాదించుకున్న జ్యోతి మల్హోత్రా.. ఆ ముసుగులో దేశద్రోహానికి పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఆమెను దర్యాప్తు సంస్థలు విచారిస్తున్నాయి. పాక్ నిఘా సంస్థలకు.. దేశానికి సంబంధించిన కీలక సమాచారాన్ని అందిస్తున్నారన్న ఆరోపణలతో అరెస్టయిన జ్యోతి మల్హోత్రా.. కేవలం ఉత్తరాదిలోనే కాదు, దక్షిణాదిలోనూ తన నెట్‌వర్క్ కలిగి ఉన్నారనే ముచ్చట లేటెస్టుగా వెలుగుచూసింది. ఆమె కేరళ పర్యటనపై ఆ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు కె.సురేంద్రన్ చేసిన ఆరోపణలే దీనికి బలం చేకూరుస్తోంది. ఈ వ్యవహారం అటు తిరిగి, ఇటు తిరిగి.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కాంపౌండ్ దగ్గరకు చేరడం.. చర్చనీయాంశంగా మారింది. సీఎం పినరయి దగ్గర బంధువులకు.. జ్యోతితో సంబంధాలున్నాయనే మాట.. రాజకీయవర్గాల్లో కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో కేరళ బీజేపీ నాయకుడు కె. సురేంద్రన్ చేసిన పోస్టు.. ఇప్పుడు సంచలనంగా మారింది. కేరళ సీఎం పినరయి విజయన్ మేనల్లుడు, రియాస్ నేతృత్వంలోని కేరళ పర్యాటక శాఖ పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కన్నూర్ పర్యటనకు స్పాన్సర్ చేసిందన్నది ఆయన పోస్టు సారాంశం. ఈ పర్యటనలో ఆమె ఎవరిని కలిసింది? ఎక్కడికి వెళ్లింది? అసలు ఆమె అజెండా ఏంటి? పాక్‌తో సంబంధాలు ఉన్న వ్యక్తికి కేరళలో రెడ్ కార్పెట్ ఎందుకు వేశారు?' అని సురేంద్రన్ ఎక్స్ వేదికగా ప్రశ్నించడం దుమారం రేపుతోంది. సాధారణంగానే కేరళ మంచి పర్యాటక ప్రదేశం. విత్ పర్మిషన్ అక్కడ ఎవరు పర్యటించినా అభ్యంతరం లేదు. కానీ, దాదాపుగా దేశద్రోహం ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్యోతి మల్హోత్రా లాంటివారు.. కేరళకు ఎందుకు వెళ్లారన్నదే ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అందులోనూ,



ఆమెకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మహ్మద్ రియాజ్ స్పాన్సర్ చేయడం%ºª% మరింత హాట్ న్యూస్‌గా మారింది. ఆయన సీఎం విజయన్‌కు మేనల్లుడు కావడంతో.. వివాదం ముదిరింది. ఈ వ్యవహారంలో.. అక్కడి ప్రభుత్వంపై ప్రశ్నలు సంధిస్తోంది బీజేపీ.జ్యోతి మల్హోత్రాపై బీజేపీ కేరళ మాజీ అధ్యక్షుడు చేసిన సంచలన ఆరోపణలు.. ఇప్పుడు దక్షిణాదిలో కొత్త ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. సౌత్‌లోనూ స్పై జ్యోతి నెట్‌వర్క్ ఉండొచ్చన్న అనుమానాలు మొదలయ్యాయి. ఈ పాకిస్తాన్ గూఢచారికి సౌత్‌లో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నాయి నిఘా సంస్థలు. ఏకంగా సీఎం అల్లుడు, రాష్ట్ర పర్యాటక మంత్రి మహమ్మద్ రియాస్ స్వయంగా.. పర్యాటక శాఖ నిధుల నుంచే అమె టూర్‌కు స్పాన్సర్ చేశారనే ముచ్చట సంచలనం సృష్టిస్తోంది. దీంతో దక్షిణాదిలోనూ ఆమె నెట్‌వర్క్ మామూలుగా లేదన్న ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో విచారణ బృందాలు సైలెంట్‌గా కూపీలాగుతున్నట్టు తెలుస్తోంది. అదే నిజమైతే.. జ్యోతికి సంబంధించి మరిన్ని సంచలన విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. తీగ లాగితే డొంక కదిలినట్టు.. ఇటీవల జ్యోతి కథలు ఒడిశాలోనూ బయటకు వచ్చాయి. అక్కడి పూరి ఆలయంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత కోణార్క్ ఆలయాన్ని కూడా ఆమె సందర్శించినట్లు పూరి క్రైమ్ బ్రాంచ్ నిర్ధారించింది. ఒడిశాకు చెందిన యూట్యూబర్ ప్రియాంక సహబిని విచారించగా ఈ విషయం వెలుగులోకి వచ్చినట్టు తెలుస్తోంది. ప్రియాంక- జ్యోతిని పూరి, చిలికా, కోణార్క్‌కు తీసుకెళ్లినట్టు క్రైమ్ బ్రాంచ్ అధికారులు స్పష్టం చేశారు. ఇప్పుడు వీరిద్దరూ తీసిన వీడియో ఫుటేజీపైనే దర్యాప్తు కొనసాగుతోంది. అసలు జ్యోతి-ప్రియాంక ల మధ్య సంబంధం ఏంటీ? ట్రావెల్ టికెట్లు ఎలా కొనుగోలు చేశారు? వారికి మరెవరితోనైనా సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో విచారణ జరుగుతోంది. వారిద్దరూ కలిసి తిరిగిన ప్రదేశాలన్నింటికీ.. ప్రత్యేక దర్యాప్తు బృందాలు వెళ్లినట్టు తెలుస్తోంది. ఇప్పటికే జ్యోతి వ్యవహారంలో కీలక విషయాలు వెలుగు చూశాయి. ట్రావెల్ విత్ జో పేరిట యూట్యూబ్ చానెల్ నిర్వహిస్తున్న ఆమె.. 2023లో పాకిస్తాన్ పర్యటనకు వెళ్లినప్పుడు.. అక్కడి హైకమిషన్ ఉద్యోగి డానిష్‌ను పరిచయం చేసుకుంది. ఆ తర్వాత పాక్ గూఢచర్య సంస్థల ప్రతినిధులతోనూ ఆమె సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలోనూ జ్యోతి.. డానిష్‌తో టచ్‌లో ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలతోనే ఆమెను అరెస్టు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు. ఆమెకు ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్లు, ఉగ్ర కార్యకలాపాల్లో పాలుపంచుకున్నట్లు ఆరోపణలు రావడంతో.. ఆ దిశగానూ విచారణ జరుపుతున్నారు. ఇదే కేసులో ఇటీవల పాకిస్థాన్ నిఘా సంస్థ ఏజెంట్లకు భారతీయ మొబైల్ సిమ్‌కార్డులు సరఫరా చేస్తున్న ఖాసిం అనే వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. పాక్‌కు గూఢచర్యం చేసిన ఆరోపణలపై ఖాసిం సోదరుడు హసిన్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కొత్తగా దక్షిణాదిలోనూ జ్యోతి లింకులు బయటపడటంతో.. ఈ వ్యవహారంలో ఇంకెన్ని కొత్త కోణాలు బయటకు వస్తాయోనన్న ఆసక్తి ఏర్పడింది.

# 11ఏళ్లలో పాలనను ఇంటింటికీ వివరించాలి

మూడవపేజీ తరువాయి..
జరగకుండా కాపాడారన్నారు. మోదీ నేతృత్వంలో పాక్ ఐఎస్ ఐ నెట్ వర్క్ ను ధ్వంసం చేసిన తీరును చూస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ర్టానికి ఎన్ని నిధులు కేటాయించామో చెప్పుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పఠాన్ కోట్ లో సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్, మూడోసారి ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ లోకి చొచ్చుకెళ్లామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఉగ్రదాడుల్లో పౌరులు, సైనికులు 42వేల మంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు.యూపీఏ హయాంలో హైదరాబాద్ గోకుల్ చాట్, లుంబినీ విమర్శించారు. పేదప్రజలకు బియ్యం, గ్యాస్ సిలిండర్, గృహాలు, నీరు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఆయుష్మాన్ భారత్, 70ఏళ్లు దాటిన వారికి కూడా వైద్యం అందే ఏర్పాటు చేశారన్నారు. గతపదేళ్లుగా 4 కోట్ల నిగృహాలు నిర్మించామని చెప్పారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, కరోనా సమయంలో సమర్థవంతంగా పరిస్థితులను ఎదుర్కోవడం, డిజిటల్ లావాదేవీల్లో నెంబర్ 1గా ఎదగడం, 98 శాతం సెల్ ఫోన్ల దిగుమతి నుంచి ప్రస్తుతం చైనాను దాటి అమెరికా లాంటి దేశానికి ఐఫోన్ లుఎగుమతి చేసే దేశంగా భారత్ నిలిచిందన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లు, ఎంఎస్ పీ ధరలు ఇతర రాష్ట్రాలకు ఇస్తుందన్నారు. ఏ వ్యాపారస్థుడు, బిల్డర్‌ను, కాంట్రాక్టర్ ను అడిగినా కమీషన్లు, వాటాలు తప్ప ఏమీ లేదని చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీలు అమలెక్కడా అని నిలదీశారు. తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధిపై చిత్తశుద్ధితో వ్యవహరించే పార్టీ తమదన్నారు.
రానున్న రోజుల్లో ఈ రాష్ట్రాన్ని రక్షించే పరిస్థితి ఈ కుటుంబ పార్టీకి, అవినీతి పార్టీకి లేదన్నారు. విశ్వాసంతో ముందుకు వెళ్లాలని అన్నారు. 77




పార్కు, దిల్ సుఖ్ నగర్, దేశంలోని వందలాది ఉగ్రదాడులు జరిగేవన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చాక ప్రతిస్పందనగా ఉగ్రవాదులను మట్టుబెట్టి, స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. ఒక్కరిని చంపితే వందమందిని చంపుతామని గట్టి సందేశాన్ని ఇచ్చామన్నారు. దేశంలో నూతన రైళ్లు, 1300 రైల్వే స్టేషన్లు ఏకకాలంలో ఆధునీకరిస్తున్న ఘనత బీజేపీ, ఎన్డీయే, ప్రధాని మోదీకే దక్కుతుందన్నారు. తెలంగాణలో కూడా బీజేపీని విమర్శిస్తున్న వారు 40 స్టేషన్లు ఏకకాలంలో ఆధునీకరిస్తున్నామని తెలుసుకోవాలని చెప్పారు. ఇందిరాపార్కులో కాంగ్రెస్ హయాంలో నాచారం, కూకట్ పల్లి, పఠాన్ చెరువు ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లో పారిశ్రామిక వేత్తలు వచ్చి ధర్నాలు చేసేవారన్నారు. ఏ ఒక్క రంగానికి విద్యుత్ కొరత లేకుండా మోదీ ఆవిష్కృతం చేశారని కిషన్ రెడ్డి చెప్పారు. ఎరువుల కోసం క్యూలో ఉన్న చరిత్ర కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉండేదన్నారు. ప్రస్తుతం ఎరువుల కొరత లేదన్నారు. ఒక్క రూపాయి పెంచకుండా, లక్షలాది రూపాయల సబ్సిడీ ఇచ్చేవారిమన్నారు. మోదీని, బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. వారణాసి, ఉజ్జయినీ మహంకాళీ దేవాలయాలను అభివృద్ధి చేసిన ఘనత మోదీదే అన్నారు. కాంగ్రెస్ 370, ఐఎస్ఐ లాంటివి శాపాలేనన్నారు. వారి చేతగాని తనంతో దేశం ఉగ్ర కార్యకలాపాలను భరిస్తోందన్నారు. నిరుపేదలకు ఐదు కేజీల బియ్యం ఇస్తున్నారని చెప్పారు. ఐటీ సెక్టార్, మహిళలకు 33 శాతం రిజర్వేషన్, తొలిసారి బీసీ జనాభా సేకరణ చేయాలని చెప్పిందే బీజేపీ అన్నారు. ఏ రోజు మహిళల కోసం రిజర్వేషన్లను కల్పించలేదన్నారు. మోదీ ప్రభుత్వం మహిళల పక్షపాత ప్రభుత్వమన్నారు. అనేక సంస్కరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రాహుల్ గాంధీకి దేశ భవిష్యత్, వాస్తవ పరిస్థితులు తెలియదన్నారు. ఎవ్వరో రాసిన స్పీచ్ ను చదివి వినిపిస్తారని కిషన్ రెడ్డి పెంచామన్నారు. రక్షణ రంగంలో దిగుమతి నుంచి ఎగుమతుల స్థాయికి ఎదిగామన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా పూర్తి దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు 53 దేశాలకు ఎగుమతులు చేస్తున్నామని కిషన్ రెడ్డి చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతున్నామని, విజనరీ ఉన్న నాయకుడు తన దేశం కూడా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో, ఆలోచనతో 2047 విజన్ ను రూపొందించారని చెప్పారు. ప్రతీఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలన్నారు.
రైతు, కార్మికుడు, ఉద్యోగస్థుడు తమ తమ రంగాలలో, వృత్తులలో తమ ఏజెండాలలో 2047 వరకు ఎదగాలన్నారు. లక్ష్యంతో ముందుకు నడవాలన్నారు. 11 ఏళ్లలో మోదీ చేసిన పనులను దేశ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాయన్నారు. సింగరేణికి 42 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఇవ్వాలని, బ్యాంకులు, సంస్థలకు రూ. 10 లక్షల కోట్ల అప్పు ఉందన్నారు. బీఆర్ఎస్ అప్పు చేస్తే తామేం తక్కువ తిన్నామా? అని కాంగ్రెస్ కూడా అప్పు చేసిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.1200 నుంచి 1500మంది తెలంగాణ బిడ్డలు ఆత్మబలిదానాలు చేస్తే వారి త్యాగాల సమాధులపై బీఆర్ఎస్, కాంగ్రెస్ లు దోచుకుతింటున్నాయని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ ఎస్ హయాంలో అవినీతి కేంద్రీకృతంగా ఉంటే, కాంగ్రెస్ హయాంలో అవినీతి వికేంద్రీకరమైందన్నారు. ఇద్దరూ కలిసి రాష్ర్టాన్ని అధోగతి పాలు చేశారని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే తెలంగాణ ప్రజల డబ్బులను ఇచ్చేవారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కూడా తెలంగాణ డబ్బులను లక్షల మంది ప్రజలు మనకు ఓటువేస్తారని అనుకోలేదని, ఇంకా కొద్దిగా కష్టపడితే 13 స్థానాలు దక్కేవన్నారు. రానున్న సమయంలో ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా, కేంద్రం సాధించిన విజయాలను చెబుతూ,సమస్యలప గళమెత్తుతు ముందుకు వెళితే బీజేపీ అధికారంలో రావడాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. ఎవరో వస్తారని,ఎవరో చేస్తారనే భావనను వదిలివేయాలని, ప్రతీ బీజేపీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు.తెలంగాణ రాష్ర్టంలో రాజకీయ, కుటుంబ డ్రామాలు నడుస్తున్నాయన్నారు. వీరి డ్రామాలతో తెలంగాణ ప్రజలు పాత్రధారులు, సూత్రధారులు కానవసరం లేదన్నారు. ఆస్తులు, అంతస్థులు, పదవుల గొడవల్లో పడవద్దన్నారు. ఈ రెండు పార్టీల అవినీతి, అక్రమాలను బయటపెట్టాలన్నారు. కాంగ్రెస్ విధానాలపై అప్రమత్తంగా ఉంటూ ఐక్యమత్యంతో, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్ లో మోదీ ప్రభుత్వాన్ని తెలంగాణలో అధికారంలోకి తీసుకువద్దామని చెప్పారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రధాని స్ఫూర్తితో, సందేశంతో కలిసి మెలిసి అందరం ఒకటే జెండా, ఏజెండాగా ముందుకు వెళ్లాలన్న విషయాన్ని పునరుద్ఘాటించారు. 5వ తేదీన పర్యావరణ దినోత్సవాన్ని కూడా విజయవంతం చేయాలన్నారు. యోగా దినోత్సవాన్ని కూడా పెద్ద ఎత్తున 20వ తేదీన ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్నారని చెప్పారు. అన్ని మండలాలు, జిల్లాలో పదేళ్ల యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు సుపరిపాలన కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. జిల్లా, మండల అధ్యక్షుల చేత నిర్వహించే ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతీ ఒకరూ కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## దేశంలో మరోసారి పెరుగుతున్న కరోనా కేసులు

### అంతకంతకూ విజృంభిస్తోంది రక్కసి..

దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి.. అంతకంతకూ విజృంభిస్తోంది. పదులు, వందలుగా ఉన్న కేసులు.. ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం చూస్తుంటే.. అది నిజమే అనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 685 కొత్త కరోనా కేసులు నమోదు కాగా%ºª% మొత్తం బాధితుల సంఖ్య 3, 395కి పెరిగింది. కొత్తగా జనవరిలో మొదలైన కరోనా వ్యాప్తి వల్ల.. ఇప్పటివరకూ 26 మంది ప్రాణాలు కోల్పోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది.కొవిడ్ 19 యాక్టివ్ కేసులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో.. కేరళ టాప్ ప్లేసును దక్కించుకుంది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో 1,336 యాక్టివ్ కేసులు ఉండగా.. ఆ తర్వాతి స్థానంలో 467 కేసులతో మహారాష్ట్ర, 375 కేసులతో ఢిల్లీ 265 కేసులతో గుజరాత్, 234 కేసులతో మన పక్కరాష్ట్రం కర్నాటక.. 205 కేసులతో వెస్ట్ బెంగాల్.. టాప్ ఫైవ్ జాబితాలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కరోనా ప్రభావం పెద్దగా కనిపించడం లేదనే చెప్పాలి.కొవిడ్ కేసులు ఒక్కసారిగా పెరగడమే కాదు, వైరస్ కారణంగా మృతిచెందుతున్నవారి సంఖ్య కూడా అంతకంతకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అందుకే పరిస్థితులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వైరస్ ప్రభావం చాలా తక్కువ స్థాయిలోనే ఉందనీ.. బాధితులందరికీ ఇంటి దగ్గరే నయమైపోతోందనీ అధికారులు చెబుతున్నారు. భయపడాల్సిన అవసరం లేదంటూ ప్రజలకు భరోసా ఇస్తున్నారు. పాజిటివ్ కేసుల శాతం 13.8గా ఉంటే.. డెత్ రేట్ 1.7శాతంగా ఉన్నట్టు ప్రస్తుత లెక్కల ప్రకారం స్పష్టమవుతోంది.పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో జన్యు శ్రేణి తక్కువ తీవ్రత కలిగిన ఓమిక్రాన్ సబ్‌వేరియంట్‌ల కారణంగా ఇన్ఫెక్షన్ పెరుగుదల కనిపిస్తోందని.. %×జవీ=% నిపుణులు అంచనా వేస్తున్నారు. నాలుగు ఓమిక్రాన్ సబ్‌వేరియంట్‌లు %ూఖీ.7, శఖీ+, జీచీ.1, చీదీ%.1.8.1లు ప్రస్తుత ఇన్‌ఫెక్షన్‌కు కారణమవుతున్నట్టు నిర్ధారించారు. వీటిలో మొదటి మూడు, తరచుగా కనిపిస్తాయనీ.. నాలుగోది మాత్రమే కొత్తగా వచ్చిచేరినట్టు చెబుతున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నామంటున్న ఎక్స్‌పర్ట్స్.. అప్రమత్తత అవసరం అయినప్పటికీ, మరీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు.

## 11 మందికి శౌర్య పతకాలు

మూడవపేజీ తరువాయి..
చేశారు. పోలీసుశాఖలోని గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన 9 మందిని శౌర్య పతకం వరించింది. 16 మంది పోలీసులకు మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకం, 47 మంది పోలీసులకు కఠిన సేవా పతకం, 461 మందికి సేవా పతకం ప్రదానం చేయనున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా పథకం, ఐదుగురికి సేవా పతకాలు లభించాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖ లో ఇద్దరికి శౌర్య పతకం రాగా, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పథకాలు, 14 మందికి సేవా పతకాలు ప్రకటించారు. ఇక అవినీతి నిరోధక శాఖ లో ఒకరికి మహోన్నత సేవా పథకం, నలుగురికి ఉన్నత సేవా పథకం రాగా, మరో 17 మందిని సేవా పతకాలు వరించాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఒకరికి మహోన్నత సేవా పథకం రాగా, ముగ్గురికి ఉత్తమ సేవా పథకాలు, 15 మందికి సేవా పతకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.




## నేడు జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలు విడుదల

మూడవపేజీ తరువాయి..
సెషన్లలో జేఈఈ మెయిన్స్ పరీక్ష జరిగింది. ఈ రెండు సెషన్ల ద్వారా 2.5 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు ఎంపికయ్యారు. వీరిలో 1.80 లక్షల మంది జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు హాజరైనట్టు తెలుస్తోంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి 40 వేల మంది ఈ పరీక్ష రాసుంటారని అంచనా. రేపు అంటే జూన్ 2వ తేదీ ఉదయం 10 గంటలకు ఫలితాలు వెల్లడి కానున్నాయి. మీ ఫలితాలను %యవముఃసజఝఃష.అఅ% ద్వారా చెక్ చేసుకోవచ్చు. మీ అప్లికేషన్ నెంబర్, పాస్‌వర్డ్ వివరాలు ఎంటర్ చేసి తెలుసుకోవచ్చు. గత ఏడాది అంటే 2024-25 విద్యా సంవత్సరంలో మొత్తం 23 ఐఐటీల్లో కలిపి 17,760 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది స్వల్పంగా సీట్ల సంఖ్య పెరగనుంది. మద్రాస్ ఐఐటీ రెండు కొత్త కోర్సులు ప్రవేశపెట్టి 80 సీట్లు తీసుకొచ్చింది. అటు ఐఐటీ బోంబే కూడా అప్లైడ్ జియో ఫిజిక్స్ కొత్త కోర్సు ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ ఐఐటీల్లో కూడా సీట్ల సంఖ్య పెరగనుంది. జూన్ 2న ఫలితాలు విడుదల కాగా జూన్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి కౌన్సిలింగ్ ప్రారంభం కానుంది. ఈసారి ఆరు విడతల్లో కౌన్సిలింగ్ జరగనుంది.



## బంగాల్ ప్రభుత్వ మద్దతుతోనే ముర్షీదాబాద్ అల్లర్లు

### హిందువులపై దాడులకు అడ్డాగా బంగాల్ అక్రమ చొరబాట్లకు నిలయంగా మారింది కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శలు

బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. బుజ్జగింపు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తుందన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించేది కూడా బంగాల్‌లోని ముస్లిం ఓట్ బ్యాంక్ కోసమేన్నారు. కోల్‌కతాలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు.బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పదవీకాలం 2026తో ముగుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. బంగాల్‌లో వచ్చే ఏడాది బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన వ్యక్తులు పహల్గాం ఉగ్రదాడిలో మరణించినా నిశబ్దంగానే ఉన్నారని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించి, మన దేశ



తల్లుల, సోదరీమణులను అపహస్యం చేస్తుందని ఆరోపించారు. అందుకే 2026లో వచ్చే ఎన్నికల్లో ఆమెకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.అనేక ఏళ్లుగా కమ్యూనిస్టులు బంగాల్‌ను పాలించారు. ఆ తర్వాత వచ్చిన మమత, మా, మాతి, మనుష్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చారు. కానీ ఆ తర్వాత రాష్ట్రాన్ని అక్రమ చొరబాట్లకు, నేరాలకు, దాడులకు అడ్డాగా చేశారు. మమతా బెనర్జీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వందలాది మంది బీజేపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారని అనరు. బంగాల్‌ను అక్రమ చొరబాట్లకు, మహిళలు, హిందువులపై దాడులకు అడ్డాగా మార్చిందని అమిత్ షా దుయ్యబట్టారు. బీఎస్ఎఫ్ కోసం అవసరమైన భూమిని టీఎంసీ ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు. బీఎస్ఎఫ్‌కు అవసరమైన భూమిని కేటాయిస్తే అక్రమ చొరబాట్లను అడ్డుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల ద్వారానే ఆ పార్టీ అధికారంలో ఉంటుందని, అందుకనే భూమిని కేటాయించడం లేదని చెప్పారు. ఇటీవల జరిగిన ముర్షీదాబాద్ అల్లర్లు రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే జరిగాయని విమర్శించారు. కేంద్ర హోం శాఖ అల్లర్లను అదుపులోకి తీసుకువచ్చేందుకు బీఎస్ఎఫ్ బలగాలను మోహరించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967